VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

# విశాలాంధ్ర

702977

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

| | ఏజంటుద్వారా | | పోస్టుద్వారా |
|---|---|---|---|
| సంవత్సరానికి | రు. 44–00 | .... | రు. 58–00 |
| 6 నెలలకు | 22–00 | .... | 29–00 |
| 3 నెలలకు | 11–25 | .... | 14–50 |
| నెలకు | 3–75 | .... | 5–00 |

సంపుటి 19 సంచిక 14 ] విజయవాడ 2—4—1969 బుధవారం [ 6 పేజీలు 12 పై.

గుణము పొదుపు
లక్షలాదులు నుపయోగించు
సంజీవగుండు పంచపాడు
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అరోగ్యమును వృద్ధిపరచును
బంగాళాదుంప తైలము
మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా?

# ప్రత్యేక తెలంగాణా జాతి, రాష్ట్ర ప్రయోజనాలకు నష్టదాయకం

## ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ తీర్మానం

హైదరాబాదు, ఏప్రిల్ 1

ప్రత్యేక తెలంగాణా జాతి, రాష్ట్ర ప్రయోజనాలకు నష్టదాయకం అని తెలంగాణా ప్రజల సంక్షేమాన్ని పెంపొందించదని నొక్కి చెబుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ మొన్న జరిగిన సమావేశంలో తీర్మానించింది.

తెలంగాణా ప్రజల న్యాయమైన యిబ్బందులను పరిష్కరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

హింసాయుత చర్యలను పాల్పడడాన్ని ఖండించింది. అవమానకర నినాదాలు అభ్యంతరమైన వ్రాతలను ఖండించింది. వీటిని విరోధించడానికి గట్టి చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరింది.

ఆంధ్రప్రదేశ్ సమగ్రత, ఐక్యతలను బలపరుస్తూ ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్లుయిచ్చిన విజ్ఞప్తిని బార్ కౌన్సిల్ ఆమోదించింది.

## ప్రత్యామ్నాయ ప్రభుత్వం ద్వారానే తెలంగాణా ప్రగతి

హైదరాబాద్, మార్చి 1

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా భూస్వామ్య విధానాన్ని రద్దుచేసి తదితర మౌలిక సంస్కరణలను చేపట్టే ప్రగతిశీల ప్రభుత్వంద్వారానేతెలంగాణా అభివృద్ధి సాధ్యమౌతుందని మార్క్సిస్టు నాయకుడు శ్రీ నందూరి ప్రసాదరావు నేడొక ప్రకటన చేశారు.

పూర్వదేశ్, భూస్వామ్య అనుకూల విధానాలనుఅవలంబించినకాంగ్రెసుముఖ్యమంత్రులే ఆంధ్రప్రదేశ్ ఏర్పడుటకు పూర్వం, తరువాత తెలంగాణా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయటం జరిగిందని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా వల్ల తెలంగాణా వెనుకబడుతనం తీరిపోతుందనటం కల్ల. అని ఆయన శ్రీ కొండా లక్ష్మణ్ ప్రకటనను ఉదహరిస్తూ అన్నారు.

### శ్రీ భీమిరెడ్డి ప్రకటన

విశాలాంధ్రలో బూర్జువా భూస్వామ్య ప్రభుత్వాన్ని తొలగించి ప్రజాప్రభుత్వం ఏర్పాటునిమిత్తం నల్గొండజిల్లాలోని వివిధ కేంద్రాలలో ప్రత్యేక తెలంగాణాను వ్యతిరేకిస్తూ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, ప్రజాతంత్ర శక్తులు సదస్సులు, సభలు జరిపి ఏర్పాట్లు జరిగాయని మార్క్సిస్టు నాయకులు శ్రీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సభలు, సదస్సులు ఏప్రిల్ మొదటి, రెండవ, మూడవ వారాలలో దాదాపు 25 కేంద్రాలలో జరుగుతాయని ఆయన తెలిపారు.

నకిరేకల్లులో ఏప్రిల్ 4 న చిట్యాలలో అరవ లేదీన, యింకా మునగాల, పెనుకలదిన్నె, తిమ్మలగిరి, ఆలేరు, భువనగిరి, బొమ్మరెడ్డిగూడెం, తదితర ప్రధాన కేంద్రాలలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీలు ఏర్పాటుచేస్తున్నాయి.

సభలలో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలనిందిగా నల్గొండజిల్లా మార్క్సిస్టు కమిటీ ప్రజలను కోరింది.

### పి. ఎస్. పి. డిమాండ్

రాష్ట్రప్రభుత్వాన్ని రద్దుచేసి అధ్యక్షపాలన విధించాలని గత మూడురోజులుగా ఇక్కడ సమావేశమైన పి ఎస్. పి రాష్ట్ర కార్యవర్గం నేడు డిమాండ్ చేసింది.

తెలంగాణాతోపాటు యితర వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం ఉన్నతాధికార కమిషన్ సలహాలు పొందాలని కార్యవర్గం తీర్మానంలో పేర్కొన్నది.

### ఎస్. ఎస్. పి. ప్రకటన

ప్రత్యేక తెలంగాణా వల్ల తెలంగాణా ప్రజల సమస్యలు పరిష్కారం కావని ఎస్. ఎస్. పి. తన మొదటి వైఖరిపట్లనే దృఢనిశ్చయంతో వున్నదని ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ సురబోయి సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

నేటికైన పర్యవసానం నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే తలంపుతో ప్రస్తుత పరిస్థితి కల్పించబడిందని అందుకు ముఖ్యమంత్రియే ప్రధాన బాధ్యులని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించేందుకు స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాంతీయ కమిటీలను రాజ్యాంగం సవరణ ద్వారా ఏర్పరచని తెలంగాణా, రాయలసీమల అభివృద్ధికి లోకసభ తక్షణ చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

తెలంగాణా సమస్యకు

## రాజకీయ పరిష్కార మార్గం కనుగొనాలి

### కేంద్రానికి లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 1

తెలంగాణా సమస్యకురాజకీయ పరిష్కార మార్గాన్ని కనుగొనటంలో కేంద్ర నాయకులు యింకెంత మాత్రం ఆలస్యం చెయ్యరాదని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

మంత్రిపదవికి రాజీనామా యిచ్చిన తదుపరి శ్రీ లక్ష్మణ్ జరిపిన యీ నాల్గవ పత్రికా విలేకరుల సమావేశంలో తెలంగాణా సమస్యకు సంతృప్తి కరమైన రాజకీయ పరిష్కార మార్గాన్నికనుగొనకుండాఆగుచేస్తున్న ముఖ్యమంత్రి నిర్లక్ష్య ధోరణిని విమర్శించారు.

తన నియోజకవర్గ ఓటర్లు కోరినట్లయితే శాసనసభా సభ్యత్వానికి కూడా రాజీనామా చెయ్యటానికి తాను సర్వసిద్ధంగా ఉన్నట్లు శ్రీ లక్ష్మణ్ చెప్పారు.

తెలంగాణా ఆదర్శాన్ని బలపరచక పోయినట్లయితే పంచాయితీ రాజ్ పదవుల్లోను, ప్రజాసంస్థల పదవుల్లోను ఉన్నవారు, శాసన సభ్యులు తమ పదవులకు రాజీనామా లిచ్చి తిరిగి ఎన్నికలకు నిలబడాలని ఒత్తిడి చెయ్యాలని శ్రీ లక్ష్మణ్ సలహా యిచ్చారు.

కేంద్ర నాయకులు తెలంగాణాలో పర్యటించి, అక్కడి ప్రజాభిప్రాయాన్ని పరిశీలించి, యీ సమస్యకు రాజకీయ పరిష్కార మార్గాన్ని కనుగొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### కొండా లక్ష్మణ్ ప్రకటన

ఇదివరకే అధ్వాన్నంగా వున్న రాష్ట్ర పరిస్థితులు తెలంగాణా ఎన్. జి. ఓ నాయకులు శ్రీ అమోస్ అరెస్టు ద్వారా మరింత క్షీణించిపోతాయని అరెస్టును ఖండిస్తూ మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడొక ప్రకటన చేశారు.

శ్రీ అమోస్‌ను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ తప్పులను వైఫల్యాలను మూలంగా తప్పుదారులు పట్టకూడదని ఎన్. జి. ఓ. లను ఆయన కోరారు.

## ప్రభుత్వోద్యోగుల నిరశనం

ఖమ్మం, మార్చి 31

తెలంగాణా రక్షణలను అమలు జరపాలని తమ 11 అంశాల కోర్కెలతో ఖమ్మం జిల్లా ఉపాధ్యాయుల సంఘం, నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల యూనియన్, డ్రైవర్ల యూనియన్‌లు సంయుక్తంగా యీనెల 24, 25 తేదీలలో జిల్లా కలెక్టర్ ఆఫీసు ఎదుటగా సామూహిక నిరాహార దీక్ష జరిపారు. మొదటి రోజున 8 మంది, రెండో రోజున 14 గురు ఉద్యోగులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నిరాహారదీక్ష జరిపిన వారిలో నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ యస్. వి. కృష్ణా, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ డి. ప్రసాదరావు, కార్యదర్శి శ్రీ ఏ. భద్రయ్య మొదలగువారున్నారు. 25 తేదీన బహిరంగసభజరిగింది.

### స్టేట్ టీచర్సు యూనియన్ పైఖరి

హైదరాబాదు, మార్చి 31

రాజకీయంగానూ, రాజ్యాంగ పరంగానూ అవసరమైతే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసి అయినాసరే తెలంగాణాకు యిచ్చిన ప్రత్యేక సౌకర్యాలను రక్షించని పక్షంలో ఏప్రిల్ 15 తరువాత ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని స్టేట్ టీచర్సు యూనియన్ నేడు తెలియజేసింది.

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా తెలంగాణాకు యిచ్చిన హామీలు నిరుపయోగమైనాయని కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

## నేతాజీ అనుచరుడు డా॥ పి. ఎన్. సిన్హా కన్నుమూత

ఇందోర్, ఏప్రిల్ 1

విప్లవ వీరుడు, నేతాజీ సుభాష్ చంద్రబోసు అనుచరుడు అయిన డాక్టర్ పి ఎన్. సిన్హా తన 53వ ఏట, నేడిక్కడ కన్నుమూశారు.

## రక్షణశాఖలో అపారదుర్వ్యయం

### —ఆడిట్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

అధికార్ల అసమర్థత, అజాగ్రత్తవల్ల, రక్షణశాఖలో లక్షలాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరుగుతున్నట్లు లోకసభకు నిన్న సమర్పించిన 1969 ఆడిట్ నివేదిక స్పష్టం చేసింది.

రక్షణశాఖకు అవసరమయిన సబ్బుల కొనుగోలులోనే సుమారు రు. 7 లక్షలు దండుగ వచ్చింది. ఒక ప్రైవేటు సంస్థ సప్లయి చేసిన సబ్బులలో రు. 6.59 లక్షల విలువగల సబ్బులు వాడకానికి పనికిరానివిగా తేలాయి.

ఉత్పత్తి యూనిట్లు సక్రమంగా పనిచేయనందువల్ల వచ్చిన నష్టం అపారం.

ఈ నివేదిక నేడు లోకసభకు సమర్పించబడింది.

ఒక ప్రైవేటు సంస్థ రు 13.18 లక్షలు విలువగల 14 లక్షల బాయిలర్లు సరఫరా చేసిందనీ, ఇటీవల అందులోనుండి కొన్ని యూనిట్లకు పంపిన సబ్బులు పూర్తి నిరుపయోగకరమైనవని అంటే కాండా వీని విలువ కంట్రాక్టరు విలువకన్నా 50 శాతం తక్కువగా నున్నదని నివేదికలో వివరించబడింది.

రు. 1.04 లక్షల విలువచేసే 1.74 లక్షల బాయిలర్లు గిడ్డంగులలోనే గడ్డకట్టుక పోయాయని తెలియజేయబడింది.

సప్లయిదారులు, అజమాయిషీ అధికారులపై 1968 అక్టోబరు స్పెషల్ పోలీసుల కేసు నమోదు చేశారు.

### ఆయుధాల ఉత్పత్తిలో

అతిసీన ఆయుధాల ఉత్పత్తి 1959 లో మంజూరు చేయబడిన ఫ్యాక్టరీలో ఉత్పత్తి మాంద్యంవల్ల 1967 లో రు. 5 కోట్ల విలువగల ఆయుధాలు, మందుగుండు దిగుమతి చేసుకోవలసి వచ్చింది.

1964-67 ల మధ్య స్థానికంగా కొనుగోలు చేసిన ఎలక్ట్రానిక్ పరికరాలు రు. 0.06 లక్షల విలువగలవి విదేశాల నుండి దిగుమతి చేసుకున్న పరికరాలు రు. 70 లక్షల విలువగలవి వృథాగా పడివున్నాయి.

ప్రభుత్వ బట్టలకు దేశంలో 1962 లోగా పూర్తి కావలసిన 60 యూనిట్లు 1967 ఆగస్టు వరకు పూర్తి అయినాయి.

మిగతా రెండు మూడు ఫుట్టాలలో పూర్తి కావలసిన 124 యూనిట్లలో 7 మార్చి 1968 సెప్టెంబరు వరకు పూర్తి అయినాయి.

రక్షణ ఉత్పత్తులు పడిపోవడానికి గల కారణాలను పరిశీలించి ఉత్పత్తిని త్వరితం చేసేందుకు సలహాలను యివ్వవలసిందిగా రక్షణ మంత్రిత్వ శాఖ 1968 నవంబరులో ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక యింకా అందలేదు.

నెలకు 10,000 రౌండ్ల మందుగుండు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. అందులో యిప్పుడు 50 శాతం మాత్రం సాధింపబడుతున్నది.

### గిడ్డంగి కిరాయి కుంభకోణం

క్యాంటిన్ స్టోర్ డిపార్టుమెంటు బొంబాయిలోని ఒక గిడ్డంగిని ఒక ప్రయివేటు వ్యక్తికి నెలకు రు 4,430 కు అద్దెకు యిచ్చింది. దానిని బొంబాయి ప్రభుత్వానికి ప్రయివేటు వ్యక్తి నెలకు రు 18,500కు కిరాయికి యిచ్చాడు. దీని మూలంగా మే 1965 నుండి 1968 మే వరకు అతనికి రు. 2050 లక్షల లాభం వచ్చింది.

## ఉక్కు రేకుల అమ్మకంలో మోసం

### —లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

లోప భూయిష్టమయిన ఉక్కు రేకులు, కడ్డీలు అమ్మకోవటంద్వారా ప్రైవేటు వ్యాపారులు లాభార్జనకు పాల్పడుతున్న సంగతి యథార్థమేనని. ఉక్కు శాఖ మంత్రి శ్రీ సి. యమ్. పూనాచా నేడు లోకసభలో అంగీకరించారు.

ఉక్కు రేకుల ధరలు, పంపిణీ మీద పట్టబద్ధమైన కంట్రోలు లేనిదే ఈ పరిస్థితిని పరిహరించలేమని మంత్రి చెప్పారు.

రూర్కెలా ఫ్యాక్టరీ నుంచి టన్ను 700 రూపాయలకు కొన్న ఉక్కు కడ్డీలను, 1300 రూపాయలకు, టన్ను 900 రూపాయలకు కొన్న రేకులను 2,200 రూపాయలకు ప్రయివేటు వ్యాపారులు అమ్ముతున్నారని కార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

మే 8 వ తేదీన జరిగే ఉక్కు సలహా కమిటీ సమావేశంలో ఈ విషయమై చర్చించి ఏదైనా ఒక నిర్ణయం చేస్తామని మంత్రి చెప్పారు.

లోపభూయిష్టంగా వుండే రేకులు, కడ్డీలను ఆయా ఫ్యాక్టరీలు యిష్టం వచ్చిన వారికి అమ్మేసుకోవచ్చునని, అందువల్ల ఇది జరుగుతున్నదని అన్నా



అంతర్జాతీయ కార్మికసంస్థ (ఐ.ఎల్.ఓ.) 50 వ వార్షికోత్సవ సందర్భంగా విడుదలయిన ప్రత్యేక తపాలా బిళ్ళ.

## కరీంనగర్ ఆస్పత్రి అభివృద్ధి

### ఆస్పత్రి సలహాసంఘ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 1

ప్రజలవద్దనుండి రు. 33 వేల విరాళాలు వసూలుచేసి ఆస్పత్రిలో క్రొత్తగా 5 ప్రత్యేకమైన రూములను నిర్మించుటకు కరీంనగర్ ఆస్పత్రి సలహాసంఘం నిశ్చయించింది.

ప్రస్తుతమున్న ప్రసూతి విభాగం ప్రజలకు సౌకర్యంగా లేనందున, వేరే చోటికి మార్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కమిటీ నిర్ణయించింది.

## బెయిలుపై 61 మంది వరంగల్ విద్యార్థుల విడుదల

వరంగల్లు, ఏప్రిల్ 1

మార్చి 28న అరెస్టు చెయ్యబడిన 61 మంది విద్యార్థులను బెయిలుపై విడుదల చేసిన సందర్భంగా నేడిక్కడి విద్యార్థులు ఊరేగింపు జరిపి, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు జరగాలని నినాదాలిచ్చారు.

పట్నంలో పలుచోట్ల విద్యార్థులు, విద్యార్థినులు దళాలవారీగా నిరాహార వ్రతం చేస్తున్నారు. 10 ఏళ్ళ బాలురికలు కూడ నిరాహారవ్రతంలో పాల్గొంటున్నారు.

## వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర : లోకసభలో పలువురి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

వచ్చే రాబీ సీజన్‌కు సంబంధించిన వ్యవసాయ ధరలను నిర్ణయించేముందు రైతుల ప్రయోజనాల రక్షణనుకూడా దృష్టిలో వుంచుకోవాలని నేడు లోకసభలో అనేకమంది సభ్యులు పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు విధంగా ధరలను నిర్ణయించాలని సభ్యులు కోరారు.

వ్యవసాయ ధరల కమీషన్ నివేదికపై ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన సవరణ తీర్మానంపై జరిగినచర్చల్లో పాల్గొంటూ, ధరలను తక్కువగా నిర్ణయించటంపై సభ్యులు తమ నిరసనను తెలియచేశారు.

వ్యవసాయ ధరల కమీషన్ సిఫారసులను శ్రీయుతులు రఘుమీర్‌శాస్త్రి (సికాకోలీర్‌శాస్త్రి), చౌదరి రణధీర్‌సింగ్‌లు సమర్థించారు. కమీషన్‌లో ఒక్క వ్యవసాయదారుల ప్రతినిధి కూడ ఎందుకు నియమించలేదని వారు ప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటైన ధరను యివ్వటం జరుగుతుందని ప్రభుత్వం హామీ యివ్వాలని వారు కోరారు.

శ్రీ మదులిమాయే ప్రశ్నకు సమాధానమిస్తూ యితర రంగాలలో మాదిరిగా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని నిర్ణయించటం కష్టమని ఆహారశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు. అయితే కమీషన్ సుమారుగా ఉత్పత్తి వ్యయానికి నిర్ణయించి రైతులకు గిట్టుబాటైన ధరను నిర్ణయించిందని శ్రీరామ్ అన్నారు.

వచ్చే సీజన్‌లో ధరలను నిర్ణయించేముందు సభ్యుల అభిప్రాయాలను కూడా పరిశీలించి కమీషన్ సిఫార్సులపై నిర్ణయం చేయటం జరుగుతుందని మంత్రి అన్నారు.

కమీషన్ నివేదికపై ఏప్రిల్ 3 వ తేదీన జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించటం జరుగుతుందని అంతకు ముందు ఆహారశాఖాధ్యక్షుడు మంత్రి శ్రీ ఎ. పి. షిండే తెలియచేశారు.

## జంటనగరాల్లో పరీక్షల బహిష్కరణ

### సగం పాఠశాలల్లో

హైదరాబాద్, ఏప్రిల్ 1

గత రెండున్నర మాసాలుగా ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి అగ్రశ్రేణిలో ఉంటున్న తెలంగాణా విద్యార్థి కార్యావరణ సమితిపిలుపుమేరకు జంటనగరాల్లోనివలువైన పాఠశాలల విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరవకుండా నిలిచిపోయారు.

కొన్నిచోట్ల హాల్ టిక్కట్లనూ, ప్రశ్నపత్రాలనూ తగులబెట్టారు.

జంటనగరాల్లోగల మొత్తం 196 హైస్కూళ్ళలోనూ సగం స్కూళ్ళలో విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదనికొన్ని పత్రికలు పేర్కొన్నాయి. పరీక్షలను వాయిదా వేశారని అధికారులు తెలియజేస్తున్నారు.

పాఠశాలల ముందు పోలీసు బందోబస్తు ఏర్పాటు చెయ్యబడింది. గన్ పౌండ్రీ సమీపంలోనిఒకవిద్యాలయం ముందు మిగతాచోట్ల హ్యాస్టళ్లపై చిన్నగా లాఠీచార్జీ జరిపి, విద్యార్థులను తరిమివేశారని తెలుస్తోంది.

ఇటీవల జరిగిన దాడుల దృష్ట్యా పోలీసుల ముందు జాగ్రత్తలు, కేంద్ర రిజర్వుపోలీసులను ముందు సాయుధ రైఫిల్ పోలీసులను కాపలా పెట్టారు.

### అమోస్ అరెస్టుకు నిరసన

శ్రీ అమోస్ నిర్బంధానికి నిరసనగా తెలంగాణా ఎన్. జి. ఓ. లు నేడుమధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రదర్శన జరిపి, తమ నాయకుడు విడుదలయ్యేవరకు నిరసన ప్రదర్శనలు జరుపుతామని ప్రకటించారు.

నగరంలో నిరాహార వ్రతం శిబిరాలు మరికొన్నింటిని నిన్నరాత్రి పోలీసులు దౌర్జన్యంగా తొలగించినట్లు తెలంగాణా ప్రజాసమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

### మంత్రుల యింటిముందు పికెటింగ్

పరిశ్రమల మంత్రి శ్రీ గుడిమూర్తి నివాసంముందు పికెటింగు చేస్తున్నఏడుగురు విద్యార్థులను యీ ఉదయం పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థులు శ్రీ గుడిమూర్తి రాజీనామా చేయాలని నినాదాలు చేసినట్లు పోలీసులు చెప్తున్నారు.

రోజుకొక్క తెలంగాణా మంత్రి యింటిముందు పికెటింగు చెయ్యాలనీ రాజీనామాకై ఒత్తిడి చెయ్యాలనీ నిరుద్యోగాదాయ విద్యార్థి కార్యావరణ సమితి నిన్న రాత్రి తీర్మానించింది.

## శంకరాచార్య ప్రకటనపై లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

గత వారాంతంలో నాగ్పూర్‌లో జరిగిన ప్రపంచ హిందూ మహాసభలో పూరీ శంకరాచార్యులవారు అంటరానితనాన్ని బలపరుస్తూ చేసిన ప్రసంగంపై రేపు చర్చ జరుగుతుంది.

సానుభూతి తీర్మానాన్ని పురస్కరించుకుని యీ చర్చకు అవకాశం లభించింది.

అస్పృశ్యతా నివారణ చట్టం మేరకు శ్రీ శంకరాచార్యులను జైల్లో పెట్టాలనీ, అప్పుడే మతంపట్ల పాత భావాలు సమసిపోతాయనీ శ్రీ మధుదండావతే అన్నారు.

ఇటీవలి నెల్లూరు, మైసూరు రాష్ట్రాల్లో అనేక మత సంఘర్షణలు జరిగాయని బి. హెచ్. ఎల్. దాట్టి పెర్నాండెజ్ అనే ఎస్. ఎస్. పి సభ్యులు చెప్పారు.

## కరీంనగర్ ఆస్పత్రి అభివృద్ధి

### ఆస్పత్రి సలహాసంఘ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 1

ప్రజలవద్దనుండి రు. 33 వేల విరాళాలు వసూలుచేసి ఆస్పత్రిలో క్రొత్తగా 5 ప్రత్యేకమైన రూములను నిర్మించుటకు కరీంనగర్ ఆస్పత్రి సలహాసంఘం నిశ్చయించింది.

ప్రస్తుతమున్న ప్రసూతి విభాగం ప్రజలకు సౌకర్యంగా లేనందున, వేరే చోటికి మార్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కమిటీ నిర్ణయించింది.

## వైమానికులకు సేవా పతకాలు

### ఎయిర్‌మార్షల్ అర్జున్‌సింగ్‌చే ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

భారత విమాన దళ సిబ్బందికి ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ నేడు 15 వాయుసేన పతకాలను, 13 విశిష్టసేన పతకాలను బహూకరించారు.

భారత విమాన దళ 36 వ వార్షికోత్సవ సందర్భంగా, ఢిల్లీ పాలం విమానాశ్రయం వద్ద జరిగిన పెరేడ్‌లో ఈ పతకాల బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

పతాక బహూకరణోత్సవానికి వచ్చిన ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్‌కు కవాతులప్రదర్శించిన విమానదళసిబ్బంది సైనికవందనం చేసింది. విమానదళ కవాతులో టి.యు. 124; హెచ్. యస్. 748. 11-14. మిగ్ విమానాలు పాల్గొన్నాయి

కవాతు తిలకించినతరువాత అర్జున్‌సింగ్ పతకాలను బహూకరించారు.

కొన్ని యుద్ధాలలో పాల్గొనటంతో పాటు, గత 36 సంవత్సరాలలోని విమానదళం మంచి అనుభవాన్ని సంపాదించిందని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ మార్షల్ అర్జున్ సింగ్ అన్నారు. పతకాలను అందుకున్న వారిని ఆయన అభినందించారు.

## అమోస్ అరెస్టుకు ఖండన

హైదరాబాదు, ఏప్రిల్ 1

తెలంగాణా ఎన్. జి. ఓ నాయకుడు శ్రీ అమోస్ అరెస్టును ఖండిస్తూ కమ్యూనిస్టు నాయకులు శ్రీ యుతులు మగ్దుమ్ మొహియుద్దీన్, రాజబహదూర్‌గౌడ్ నేడొక పత్రికా ప్రకటన చేశారు.

విచారణ జరపడానికి వీలులేకుండా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద శ్రీఅమోస్ అరెస్టును మేము ఖండిస్తున్నాం. రాజకీయ, సాంఘిక సమస్యలు నిరంకుశ పద్ధతులద్వారా పరిష్కరింపబడవు. ఈ పద్ధతులు ఇంకా ప్రభుత్వ దివాళాకోతనాన్ని బహిరంగపరుస్తాయి. అని వారు తమ ప్రకటనలో తెలిపారు.

ప్రత్యేక తెలంగాణా వాదులు పాలక లుగా ఎన్. జి. ఓలు పుంతరావని మేము కోరుకున్నాం. వారి యిబ్బందులు ట్రేడ్ యూనియన్ పద్ధతుల్లోనే పరిష్కారమౌతాయి. రక్షణల అమలుకు పున్న అడ్డంకులు రాష్ట్రాంతరం సవరణద్వారా తొలగింపబడుతాయి.

పర్వీసుల ప్రధాన అధికారిఅయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తొలగించారు. ప్రస్తుత పరిస్థితికి అయన దాత్వత తప్పుచేసినాడు అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెసును రద్దు చేయాలని కోరుతూ అనధికార తీర్మానం

### ఫరీదాబాద్‌లో చర్చించాలని నోటీస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

కాంగ్రెస్‌పార్టీని రద్దుచేయాలనే అనధికార తీర్మానంపై ఫరీదాబాద్ సమావేశంలో చర్చ జరగాలని ఢిల్లీకి చెందిన కాంగ్రెస్ వాదిఒకరు అనధికార తీర్మానానికి నోటీస్ యిచ్చారు. ఫరీదాబాద్ సమావేశం ఈ నెలాఖరున జరుగుతుంది.

జాతిపిత గాంధీ వాంఛలను మనం ఎలాగూ నెరవేర్చలేక పోయినాం గనుక, ఆయన శత జయంతి సంవత్సరంలో, "కాంగ్రెసును రద్దుచేయమన్న" ఆయన తుది సలహా నయినా పాటించుదామని నిజలింగప్పకు వ్రాసిన లేఖలో శ్రీజగదీష్ వాచీషియా అన్నాడు.

రాజకీయాలు వదిలి, గాంధీ అంటే అభిమానం గలవారు నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనటం మంచిదని సూచించారు.

"మనల్ని మనం వక్కదిద్దుకోవటానికి ఇంతకంటే మంచిమార్గంలేదు. నిస్సహాయతతో ఈ సూచన చేశానన్నా అందుకు నేను విచారించను" అని ఆ లేఖలో వ్రాశారు.

## రాజ్యసభ సమావేశం ఏప్రిల్ 28 న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

లోకసభచే ఆమోదింపబడిన అప్రోప్రియేషన్, ఆర్థిక బిల్లులను పరిశీలించేందుకై రాజ్యసభ ఏప్రిల్ 28 న తిరిగి సమావేశమవుతుందనీ, ఆ సమావేశం మే 16 వరకు కొనసాగుతుందనీ తెలుస్తోంది.

ఆ సమావేశంలో పరిశీలించబడే బిల్లుల్లో గుర్తుతప్పినట్టు, ఎరిమిన వ్యాపార కార్యకలాపాల బిల్లు ప్రధానమైనదని తెలుస్తోంది.

తెలంగాణా

## ఎస్.జి.ఓ.ల ప్రత్యేకరాష్ట్రవాదం: శ్రీ సత్యనారాయణరెడ్డి ఖండన

హైదరాబాదు ఏప్రిల్ 1

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ఆందోళన జరపాలనే తెలంగాణా ఎన్. జి. ఓ ల నిర్ణయం, తెలంగాణా శాసనసభ్యులను, మంత్రులను గృహనిర్బంధంలో పెడతామనే బెదిరింపులను తీవ్రంగా ఖండించ వలసివున్నదని ఎ. పి టి యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ సత్యనారాయణరెడ్డి నేడొక పత్రికా ప్రకటన చేశారు.

గత కొద్ది నెలల నుండి తెలంగాణా ఎన్. జి. ఓ. ల నాయకత్వం ప్రత్యేక తెలంగాణాకొరకు పనిచేస్తున్నదనీ. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా తీసుకొని ప్రత్యేక తెలంగాణా డిమాండ్‌ను బహిరంగంగానే చేయబోతుందని అయిన అన్నాడు.

గత 12సంవత్సరాలుగా ప్రభుత్వం తెలంగాణాసర్వీసుల రక్షణలతోసహా తెలంగాణాకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను ఉల్లంఘించింది. తెలంగాణా వారికి ప్రత్యేకింపబడిన ఆయిదేవ ఉద్యోగాల్లో యితర ప్రాంతాల వారిని నియమించడంవల్ల వందలకొలది తెలంగాణా ఉద్యోగులు ఉద్యోగభద్రతకు, ప్రమోషన్ అవకాశాలు పూర్తిగా దెబ్బతిన్నారని ఆయన విమర్శించారు.

తెలంగాణా ఎన్. జి. ఓ ల ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను ఎ. పి. టి. యు. సి. పూర్తిగా బలపరుస్తున్నది. తెలంగాణాలో ఉద్యోగ పరిస్థితులు, ప్రమోషన్ల సందర్భాల్లో రక్షణలను ఉల్లంఘించిన ఘటనలపై ఉన్నతాధికార కమిషన్ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వాన్ని విమర్శించటం, సమ్మెతో సహా ఇతరత్రా పోరాటాల ద్వారా న్యాయసమ్మతమైన కోర్కెలను సాధించడం అందరికీ ఆమోదయోగ్యమైనది. అందరి మద్దతు కూడ పొందే యోగ్యత కలిగి వుంటుంది. కొద్ది మంది ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాల రక్షణ నిమిత్తం ప్రస్తుతమున్న రాష్ట్రాన్ని త్రిప్పడం సరియైనదేనా? ప్రభుత్వోద్యోగులు రాష్ట్రానికి చేసవలసినదేనా? లేక వారి ప్రయోజనాల నిమిత్తం రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రధానంగా ప్రజల శ్రేయస్సు దృష్ట్యానే రాష్ట్రం ఏర్పడింది. రాష్ట్రానికి సేవచేయడం ప్రభుత్వోద్యోగుల ప్రధాన కర్తవ్యం. కాని ప్రస్తుత

ఖమ్మం డిపో ఆర్. టి. సి. ఉద్యోగుల ఆందోళన

# అధికార్ల అలసత్వంవల్ల బస్సుల అధ్వాన్నస్థితి

['విశాలాంధ్ర' విలేకరి]

రాష్ట్రంలోని ఆర్. టి. సి. బస్ డిపోలన్నింటిలోను పూర్తి అధ్వాన్న పరిస్థితిలో బస్సులను నడుపుతున్న ఘనత ఖమ్మం డిపోకు దక్కుతుంది. ఈ డిపో బస్సు ఏదైనా ప్రయాణం మొదలుపెడితే చివరి దాకా వెళ్తుందన్న నమ్మకం ప్రజలకు ఏమాత్రం లేకుండాపోయింది. ఎటువంటి భద్రతా లేకుండా పూర్తిగా మట్టికొట్టుకొని. సరియైన యంత్రసామగ్రిలేని ఈ డిపో బస్సులను చూసి ప్రజలు అసహ్యించుకొనే పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు. ఖమ్మం డిపో నడిపే సర్వీసులకు ఒక నిర్ణీతమైన సమయమంటూ లేదు.

వీటికి కారణాలు ఏమిటి? ఖమ్మం బస్సు డిపోపద్ద నీటి సదుపాయం కొరకు త్రవ్వబడిన బావి గత సంవత్సరంగా ఎండిపోయింది. ఆనాటినుంచీ డిపోవద్ద నీటి సౌకర్యం లేకుండా పోయింది. ఖమ్మం డిపోలో బస్సుల రిపేర్లకు కావలసిన విడిభాగాలు తెప్పించటంలో అధికార్లు పూర్తి నిర్లక్ష్యం వహించారు. పొదుపు పేరుతో పాత సామానులతో బస్సులను నడపాలనే జాగ్రత్తయం తప్ప దాని మూలంగా బస్సులు ఎంతపాడయిపోతున్నయో ఆలోచన ఏరోజూ ఈ డిపో పాలకులకు వచ్చినట్లులేదు. దానికి తోడు ఈ డిపోలో వున్న దాదాపు 53 బస్సులలో కనీసం 20 బస్సులు కార్పొరేషన్ నిబంధనల ప్రకారం "సర్వీసు" పూర్తి అయిపోయినవి అయినా వాటిని మార్చి కొత్త బస్సులను ప్రవేశ పెట్టే ప్రయత్నం జరగలేదు. కనీస అవసరాలు కూడా తీర్చలేని అసమర్థత యాక్కడి అధికారులలో పేరుకొని పోయింది. దాని మూలంగా ఇంజనుఆయిలు వగైరా ఇంధనముల ఖర్చు పెరిగింది.

పై విషయాలను సరిచెయ్యటానికి బదులు ఈ డిపో మేనేజరును పై అధికారులు ఎటువంటి వివరాలడిగినా గతంలో అది కార్మికుల నిర్లక్ష్యంగా చిత్రీకరించడం జరిగింది. అంతేగాక పై అధికారులను మభ్యపరచుటకు అనేక మంది కార్మికులపై క్రమశిక్షణా చర్యలకు కూడా పాల్పడ్డారు.

ఈ డిపో దుస్థితి గురించి గత సంవత్సరముగా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్. కృష్ణా ప్రాంచి నాయకులు అనేక పర్యాయములు డివిజనల్ కంట్రోలర్‌తోను. కేంద్ర నాయకులు చీఫ్ ఇంజనీరుగారితోను సంప్రదింపులు జరిపారు. ప్రతీసారీమాటలలో పరిస్థితి మెరుగుపరుస్తామన్న హామీలేగాని పరిస్థితిమాత్రం రోజురోజుకూ దిగజారిపోతోంది. దానితోబాటు కార్మికులపై కక్ష సాధింపు చర్యలుకూడా పెరిగినై.

ఇప్పటికి ఎనిమిది మాసములుగా కార్మికులకు చెల్లింపవలసిన ఓవర్‌టైము వేతనాలు చెల్లింపలేదు, దాదాపు 75 మంది కార్మికులు యిప్పటికి 3 నుండి 8 నెలలుగా ఎటువంటి విచారణ లేకుండగా సస్పెన్‌షన్‌లోవున్నారు. యూనిఫారంలు సకాలంలో సప్లయికాలేదు. అఖరికి గ్యారేజీలో కార్మికులకు ఇవ్వవలసిన క్షౌరములకడుగుకొనుటకు సబ్బు. గుడ్డ అనేవి మామూలుగా సరఫరా జరుగలేదు. వారి పట్ల పొదుపు. మురుగుదొడ్ల సౌకర్యం డిపోలో లేకుండా పోయినై.

ఈ డిపోలోని బస్సుల దుస్థితిని తెలియపరచుటకు ఈ క్రింది వివరణలు కొంత వుపకరిస్తాయి.

పది సంవత్సరములు పైబడిన సర్వీసు గల బస్సులు 4. [illegible] బస్సులు 7. ఏడు సం॥ బస్సులు 8. [illegible] సం॥ల బస్సులు 9. మూడుసం॥రాల 4 [illegible] బస్సులు 30 ప్రస్తుతము ఈ డిపో[illegible]న్నాయి.

డిపోలోని బస్సులను సిటీలో కదిగి ఇప్పటికి పది మాసములు దాటింది.

జనవరి మాసములో 319 సర్వీసులు, ఫిబ్రవరి మాసములో 320 సర్వీసులు. మార్చి నెలలో 22 వ తేదీవరకు 334 సర్వీసులు నేర్పులు అయ్యాయి. ఈ డిపోకు అనుబంధ డిపోగా వున్న జగ్గయ్యపేట డిపోలో 33 బస్సులు వున్నా, 52 బస్సుల ఈ డిపోకు ఆగు విడిభాగముల కొనుగోలుబస్సు జగ్గయ్యపేట డిపో బస్సులో 2/3 వంతు మాత్రమే.

రాష్ట్రంలోని మిగిలిన డిపోలలో నడుస్తున్న లేలేండు బస్సులు సగటున ఒక లీటరు డీసెల్ ఆయిల్‌కు 4 కి. మీ. నడుస్తుండగా ఈ డిపో సగటు 3.4 కి. మీ. మాత్రమే.

దినదినము దిగజారుతున్న బస్సులపరిస్థితి, పెరుగుతున్న పగసాధింపు చర్యల దృష్ట్యా కార్మికులు మార్చి నెల 22 వ తేదీ నుండి ఆందోళనోద్యమాన్ని చేబూనారు.

ఆందోళనలో రెండవభాగంగా కార్మికులందరూ ఓవర్‌టైము. డబుల్‌డ్యూటీలను బహిష్కరించారు. దాదాపు 15 మంది కార్మికులు సస్పెన్షన్లపొందిన కార్మికులు తమకార్యక్రమం చేపట్టడంలో రోజుకు 47 సర్వీసులు నడుపవలసిన ఈ డిపోలో మార్చి 25 వ తేదీన 10 సర్వీసులు 26 వ తేదీన 12 సర్వీసులు, 27 వ తేదీన 17 సర్వీసులు రద్దు అయినాయి.

కార్యక్రమంలో మూడవభాగంగా మార్చి 28 వ తేదీ నుండి కార్మికులు మోటారు వాహనాల చట్టంనిబంధనల ప్రకారం వుండవలసిన కనీస భాగాలులేని బస్సులను నడపటం ఆపుదేశారు. దీని ఫలితంగా మార్చి 28 వ తేదీన 28 సర్వీసులు. మార్చి 29 న 24 సర్వీసులు, మార్చి 30 న 25 సర్వీసులు రద్దు అయినాయి. మార్చి 30 నుండి అధికారులు తమంతట తాము 25 సర్వీసులు నడుపగలవనిన పరిస్థితి ఏర్పడింది. అంతేగాదు. డిపోలోని 4. 5 బస్సులలోని పరికరాలను తొలగించి మిగిలిన బస్సులను ఆపుచున్నారు. దీనినిబట్టి కార్మికుల దీక్షాపరు ఎంత స్థాయిలోనున్నది పూర్తిగా అర్థమవుతుంది.

ఖమ్మం డిపో ఆర్. టి. సి కార్మికులు జరుపుతున్న ఈ పోరాటంలో తమ వ్యక్తిగత లాభాలకన్న. ప్రయాణీకులకు సౌకర్యవంతమైన భద్రతతో కూడిన సేవ ముఖ్యమైన ధ్యేయం. అధికారుల నిర్లక్ష్యంవల్ల సంస్థకు కలుగుతున్న నష్టానికి నిరాలంబటం వారి అశయం. అందువలన వారికి అందరి సహాయ సహకారాలు అందటం సహజం.

## గుంటూరు బ్రాంచి ఆర్.టి.సి ఉద్యోగుల కార్యదర్శి సంఘీభావం

తెనాలి, ఏప్రిల్ 1

ఖమ్మం డిపో కార్మికులు జరుపుతున్న ఆందోళన పట్ల సంఘీభావాన్ని తెలియచేస్తూ గుంటూరుబ్రాంచి ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఈదర సాంబశివరావు నేడొక ప్రకటన చేశారు.

కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించకుండా ఖమ్మం డిపో మేనేజర్ అనుసరిస్తున్న మొండి వైఖరిని శ్రీ సాంబశివరావు విమర్శించారు. ఈ విషయమై కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జోక్యంచేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం డిపో కార్మికులను ఒంటరిగా లొంగదీయాలని ప్రయత్నించినట్లయితే అది సాధ్యమయ్యేది కాదని ఆయన హెచ్చరించారు.

## హిందూస్థాన్ జింక్ సంస్థ చైర్మన్‌పై ఆరోపణల దర్యాప్తు

న్యూఢిల్లీ, ఏప్రియల్ 1

కార్మిక సంఘాల నివేదికలో పక్షపాతంగా వ్యవహరించారని, హిందుస్థాన్ జింకు కర్మాగారం చైర్మన్ శ్రీ రఘునాథ సింగ్‌పై వచ్చిన ఆరోపణలను ప్రభుత్వం పరిశీలిస్తుందని కేంద్ర గనులశాఖ స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథరావు నేడు లోక్‌సభలో తెలియజేశారు.

లోక్ సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఓంకారలాల్ బొహ్రేవేడినిన పై విషయంపై జరిగిన అరగంట చర్చకు సమాధానమిస్తూ మంత్రి పైవిషయం తెలియజేశారు.

కార్మిక సంఘాల కార్యకలాపాలలో ఎలాంటి జోక్యం కలుగజేసుకోవద్దని కర్మాగార అధ్యక్షునికి ప్రభుత్వం తప్పకుండా సలహాయిస్తుందని శ్రీ రావు అన్నారు.

అధ్యక్షుని వెనకకు నిలిపిస్తారా? అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రామానాథన్ శాస్త్రి ప్రశ్నించగా ప్రస్తుతం అలాంటి దేమీ లేదన్నారు.

ముడిసరకులు సరఫరాలేని కారణంగానులు ఇంతవరకు అభివృద్ధి జేయలేదు. గనుక, ఈ కర్మాగారంలో ఉత్పత్తి వెనుకబడిందన్నారు.

గనులఅభివృద్ధికి ఒకఇంజనీరును నియమించాలని ప్రభుత్వం నిశ్చయించిందని, అవసరమైతే విదేశీసహకారాన్ని పొందటానికి ప్రయత్నిస్తామన్నారు.

హిందూస్థాన్ జింక్ కర్మాగారాన్ని పూర్తిగా అభివృద్ధి చేయకముందే విశాఖపట్టణంలో మరియొక జింక్ కర్మాగారాన్ని స్థాపించుటకు ప్రభుత్వం ఎందుకు తలపెట్టిందని శ్రీ బొహ్రా అడిగారు. ప్రస్తుతం దేశంలోనికర్మాగారాలు 1973.74నాటికి 376వేల టన్నుల జింక్‌నుమాత్రమే వుత్పత్తిచేయగలవని, కాని అప్పటికే దేశానికి 1 లక్ష 50 వేల టన్నుల జింకు అవసరమౌతుందన్నారు. అందువల్ల విశాఖపట్టణంలో మరియొక జింకు కర్మాగారాన్ని నిర్మించటానికి ప్రభుత్వం తలపెట్టిందన్నారు.

## కిడ్వాయ్ తపాలాబిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

స్వర్గీయ రఫీఅహమ్మద్ కిద్వాయ్ గౌరవార్థం తంతిత పాలా శాఖవారు నేడొక ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేశారు.

1970 లో విడుదల చేయాల్సిన యీ స్టాంపును ఒక సంవత్సరం ముందుగావచ్చిన ఆకాశవాణిమెయిల్ స్కీమ్ 20వ వార్షికోత్సవ సందర్భంగా విడుదల చేస్తున్నారు.

కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా కిద్వాయ్ తపాలా బిళ్ళను ఒక ప్రత్యేక ఉత్సవంలో విడుదల చేశారు. ఉత్సవానికి కిద్వాయ్ కుటుంబీకులు కూడా హాజరైనారు.

తపాలాశాఖలో విస్తృతమైన మార్పులు చేసి మెయిల్ సర్వీసును ప్రవేశపెట్టిన ఘనత శ్రీ కిద్వాయ్‌కే దక్కిందని శ్రీ సిన్హా అభివర్ణించారు. అనేక యితర వసతులను కూడా శ్రీ కిద్వాయ్ ప్రవేశ పెట్టినట్లు శ్రీ సిన్హా చెప్పారు.

క్లిష్టమైన ఆహార సమస్యను నిర్వహించడంలో ఆయన పాత్ర మరువరానిది. కొద్ది అనుభవంతో. కొద్ది ఉత్సాహంతో యింతటి గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చీకటిలో ప్రయాణం చేయటం లాంటిది అని శ్రీ సిన్హా శ్రీ కిద్వాయ్‌కి జోహార్లర్పించారు.

మెయిల్ సర్వీసులవల్ల వార్తా సౌకర్యాలకు సుగమ మార్గం వేశారని శ్రీ సిన్హా అభివర్ణించారు.

భారత్ ఈ సంతలో 1954నుండి పాల్గొంటున్నది. భారత్ యిందులో పాల్గొనడం యిదిరెండవ సారి. భారత్‌కుచెందిన ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు మొత్తం 120 కి పైగా పాల్గొన్నాయి.

## ప్రపంచమంతటినీ ఆకర్షించిన లీప్జిగ్ ప్రదర్శన

మద్రాసు, ఏప్రిల్ 1

మార్చి 2 నుండి 11వ తేదీ వరకు జరిగిన 1969 వ సంవత్సరపు లీప్జిగ్ ప్రదర్శన ప్రపంచ వ్యాపిత ఆకర్షణను పొందింది.

65 దేశాలనుంచి దాదాపు 10,000 మంది ప్రదర్శకులు పాల్గొన్నారు. 87 దేశాలనుండి దాదాపు 6 లక్షల ప్రేక్షకులు ప్రదర్శనను తిలకించారు.

20 దేశాల ప్రభుత్వ ప్రతినిధి బృందాలు ఈ ప్రదర్శనను సందర్శించాయి.

కొనుగోలు దారులను అమ్మకం దారులను ఈ ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షించింది. ఈ విధంగా ప్రపంచ వాణిజ్య, ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా రూపొందింది.

ఈ సంవత్సరం ఈ ప్రదర్శనలో పెట్టుబడిదారీ దేశాలనుండి అధికంగా ప్రదర్శకులు వచ్చారు. వస్త్రమార్కెటు వ్యాపార వర్గాలు ప్రత్యేక ఆసక్తి చూపాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఉదాహరణగా భారత్. లాటిన్ అమెరికా దేశాలు పాల్గొనటం గమనించతగ్గ విషయం.

భారత్ ఈ సంతలో 1954నుండి పాల్గొంటున్నది. భారత్ యిందులో పాల్గొనడం యిదిరెండవ సారి. భారత్‌కుచెందిన ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు మొత్తం 120 కి పైగా పాల్గొన్నాయి.

## సత్యనారాయణరెడ్డి ఖండన

(1 వ పేజీ తరువాయి)

మరోసారి తమ ముఠా రాజకీయదరంగంలో పావులుగా వాడుకొనుటకు ప్రయత్నించడం చాలా విచారమైన విషయని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగులలో రగులుతున్న ప్రాంతీయ విద్వేషాలు. ధాన్యతా రహితమయిన వర్గాలు గొంతెమ్మ కోర్కెల సాధనకు రంగంలోదిగటం వాటికి తమ దుష్ట వర్యలే కారణమని రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ తెరుగుపాటు వర్గాలు గుణపాఠాన్ని నేర్చుకుంటాయా? అని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగాల్లో కల్లోల పరిస్థితులు సృష్టించినందుకు బాధ్యత ప్రభుత్వానిదేనని ఏ. పి. టి. యు. సి. విర్దేశిస్తున్నది. ప్రమోటెడ్ డిటెన్షన్ పట్టం క్రింద శ్రీ ఆమోద్ ను అరెస్టు చేయాటాన్ని ఎ. పి. టి. యు. సి. ఖండిస్తున్నదని ఆయన అన్నారు.

తెలంగాణా ఎన్. జి. ఓ. లు టీవర్గ నియామకాల్లో ప్రమోషన్లు, సీనియారిటీ లిస్టులు తయారుచేయటంలో జరిగిన అన్యాయాలను విచారించేందుకు రక్షణమే ఉన్న అధికార కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఎ. పి. టి. యు. సి. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది.

న్యాయరీత్యా చెల్లకున్నా తెలంగాణా ఎన్. జి. ఓ. లు టీవర్గ సమస్యల రక్షణలవల్ల సవరణాహక కలిగి వుండాలని ఎ.పి.టి.యు.సి ఆంధ్ర ఎన్. జి. ఓ. లను కోరుతున్నది.

రాజ్యాంగ సవరణద్వారా తెలంగాణా హక్కుల రక్షణలను అమలుజరపటమే రాష్ట్రవిధానం,

తెలంగాణాప్రజల న్యాయసమ్మతమైన పోరాటం, డిమాండ్లకు ఎ. పి. టి. యు. సి, మద్దతు లభిస్తుంది. తెలంగాణా హక్కుల అమలు నిమిత్తం రాజ్యాంగ సవరణకు ఎ. పి. టి. యు. సి. హర్షం ప్రకటిస్తుంది. రాష్ట్ర సమైక్యతకు కృషిచేస్తానని శపథం చేస్తున్నది అని ఆయన అన్నారు.

## ఆకాశవాణిలో వాణిజ్య ప్రచార విభాగం

### కేంద్ర రేడియో మంత్రి శ్రీ సిన్హాచే ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో వాణిజ్య ప్రచారాల విభాగాన్ని కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు ప్రారంభోత్సవం జరిపారు. ఉత్తర భారతంలో రేడియో కేంద్రాలలో వాణిజ్య ప్రచారాల విభాగాన్ని ఏర్పాటు చేసినబాటలో ఢిల్లీ కేంద్రం మూడవది.

ఈ సర్వీసులకు ప్రారంభోత్సవంజేస్తూ శ్రీ సిన్హా బొంబాయి, పూనా, నాగ్‌పూర్, కలకత్తాలలో వాణిజ్య ప్రచారాలు మంచి లాభాలను చేకూర్చిపెట్టాయి. అనేకమంది కళాకారులను, రచయితలను, సంగీత విద్వాంసులను వారి వారి సామర్థ్యాలనుబట్టి రేడియో కేంద్రాలలో నియమించారు. ఆకాశవాణి జాతీయ అవసరాలకు [illegible]నటుగా రేడియో, టెలివిజన్ పౌకర్యాలను ఏ స్థిరంచేస్తే అధిక లాభాలను సంపాదిస్తుంది.

ప్రాథమిక సర్వీసులను ఢిల్లీలోని రోహ్టక్, టర్నాన్, మీరట్ ప్రాంతాలలో ప్రవేశపెడ్తారు. 25 మైళ్ళదూరం విస్తరించగల రెండోరకం సర్వీసులను అనేక రాష్ట్రాలను కలిపే జిల్లాల వరకు ప్రవేశపెడతారు అని చెప్పారు.

# రైలు ప్రమాదాలపై మంత్రి అవాస్తవప్రకటన

### —లోక్‌సభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

రైలు ప్రమాదాలు జరుగడానికి అధికభాగం రైల్వే సిబ్బంది కారణమని ప్రకటించినందుకు రైల్వే మంత్రి రామ్‌సుభాగ్ సింగ్‌కు నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు విమర్శించారు.

రైళ్ళను అధిక వేగంగా నడిపించడం, రైళ్ళ పరిస్థితి ఇంజనీరింగ్, మెకానికల్ సాయంతో మెరుగుదల లేకపోవడం లాంటి యితర విషయాలను తక్కువగా మంత్రి చెప్పారని అన్నారు.

సిబ్బంది వైఫల్యాల కారణంగా 80.7 శాతం రైలు ప్రమాదాలు జరిగాయన్న కుంజ్రూ కమిటీ పరిశీలనలను రామ్‌సుభాగ్ సింగ్ ప్రస్తావించాడు.

సిబ్బందిని విద్యావంతులుగా చేయడం, పకర్బందీ అయిన పరిశీలన, ఆధునిక ఇంజనీరింగ్ సాయం ఇవ్వడం వంటి నాలుగు అంశాల ప్రణాళిక అమలుపరచామనీ కాబట్టి రైలు ప్రమాదాలు కొద్దిగా తగ్గాయని అన్నారు. ఈ విషయం వాంఛూ కమిటీ తాత్కాలిక నివేదికలో తెలియచేయబడిందని అన్నారు.

డాక్టర్ సుశీలానయ్యర్ తదితరుల ప్రశ్నలకు ఆయనసమాధానం చెబుతూ 1965-66లో 1201 రైలు ప్రమాదాలు. 1966-67 లో 1097 రైలు ప్రమాదాలు, 1968 ఏప్రియల్, ఈ సంవత్సరం ఫిబ్రవరి మధ్య 1111 రైలు ప్రమాదాలు జరిగాయని అన్నారు.

1965-66 లో 123, 1966 67లో 300 మంది. 1967-68లో 233 మంది 1968-69లో మొదటి 10 మాసాల్లో 163 మంది మరణించారని అన్నాడు. గాయపడిన వారి సంఖ్య వరుసగా 1205, 1270, 1011, 871 వున్నదని అన్నాడు.

రైలు ప్రమాదాలు జరగకుండా, రక్షణ నిబంధనలు ఉల్లంఘించి, దగ్గరదారిపట్టినందుకు సిబ్బంది అనుసరించకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నామని అన్నారు.

రైళ్ళవర్గీకరణ 12 నుండి 16 గంటల వరకు పనిచేయిస్తున్న కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి పనిగంటలు తగ్గించడానికి యేమిచర్యలు తీసుకున్నారని హెచ్. పి. కిరోనాయి ప్రశ్నించారు.

సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారనీ ఈ విషయాన్ని సవివరంగా పరిశీలిస్తున్నామని మంత్రి చెప్పారు.

కుంజ్రూ కమిటీ నివేదిక అమలు వరదడానికి గడువుపెట్టారా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ కుంజ్రూ కమిటీ నివేదికను అమలు పరచినందుకు వాంఛూ కమిటీ ప్రభుత్వాన్ని అభినందించిందనీ చెప్పాడు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నకు సమాధానం చెబుతూ మూడింట ఒక వంతు లెవెల్ క్రాసింగ్‌లవద్ద మనుష్యులు కావలా వున్నారని అంగీకరించాడు. త్వరలో యిలాంటివాటివద్ద మనుష్యులను వుంచుతామని అన్నారు.

## రాజమండ్రి పేపరుమిల్లు వివాదం

### అడ్జుడికేషన్‌కు నివేదన

హైదరాబాద్, మార్చి 31

రాజమండ్రి పేపరుమిల్లు కార్మికులకు మేనేజిమెంటుకు మధ్య గల పారిశ్రామిక వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు లేబర్ కోర్టు అడ్జుడికేషన్‌కు పంపింది.

## రేడియో ఉద్యోగుల వేతన నిరాకరణ సమ్మె

### డి.ఎ. మూలవేతనంతో కలపాలని డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

కరువుభత్యాన్ని జీతాలతో కలపవలసిందనే, తమ డిమాండును ఆమోదించ చేసేందుకు ఆకాశవాణి కళాకారులు, ఉద్యోగులు ఈ రోజు తమ జీతాలను తీసుకోరాదని నిశ్చయించారు.

ఆకాశవాణి కళాకారుల యూనియన్. ఉద్యోగస్తుల యూనియన్ వేతన నిరాకరణ సమ్మె చేయటకు నిశ్చయించినట్లు, యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ దాబ్‌పామ్ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే సౌకర్యాలన్నీ ఆకాశవాణి కళాకారులకుకూడా వర్తిస్తాయని కాంట్రాక్టులో వున్నప్పటికీ ఆకాశవాణి అధికారులు వాటిని అమలు పరచటం లేదన్నారు.

కరువుభత్యాన్ని జీతాలతో కలపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం వుత్తరువులు జారీ చేసినప్పటికి. ఆకాశవాణి మేనేజిమెంటు వాటిని అమలు పరచటం లేదన్నారు.

సకాలంలో కేంద్రప్రభుత్వ వుత్తరువుల మేరకు ఆకాశవాణి మేనేజిమెంటు కరువు భత్యాన్ని జీతాలలో కలపకపోతే, కళాకారులు తరువాత తీసుకోవలసిన దర్యలు గురించి నిర్ణయిస్తారన్నారు.

## బెంగాల్ తాత్కాలిక గవర్నరుగా సిన్హా ప్రమాణస్వీకారం

కలకత్తా, ఏప్రిల్ 1

పశ్చిమ బెంగాల్ తాత్కాలిక గవర్నర్‌గా కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ డి. యన్. సిన్హా రాజభవన్‌లో నేటి వుదయం ప్రమాణ స్వీకారంచేశారు. ఆయన గౌరవార్థం 17 తుపాకులు పేల్చబడ్డాయి.

కలకత్తా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ పరేష్‌నాథ్ ముఖర్జి శ్రీసిన్హాచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారానంతరం గవర్నర్ ప్రజలకొక సందేశమిస్తూ బెంగాల్ మంత్రి వర్గి సభ్యులందరూ ఉత్సాహవంతులని అన్నారు.

## మధ్యప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ వాయిదా

భోపాల్, ఏప్రిల్ 1

మార్చి 26 వ తేదీన వదవీ స్వీకారం చేసిన ఇరువురు సభ్యులుగల మధ్యప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ ఏప్రిల్ మొదటి వారంలో జరిగే సూచనలు లేవు.

కేంద్రనాయకులతో చర్చలు జరిపి ముఖ్యమంత్రి శ్రీ శుక్లా నేడుదయం రాష్ట్ర రాజధానికి వచ్చారు. ఇంకా మంత్రివర్గ విస్తరణ గురించి కాంగ్రెసు అధ్యక్షునితో చర్చించవలసి వుందని ఆయన అన్నారు.

మిశ్రమప్రభుత్వ ఏర్పాటువిషయంగురించి గడిచిన నాలుగు రోజులూ కేంద్ర నాయకులకు వివరించానని చెప్పాడు.

మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటు గురించి ఏప్రిల్ 4 నుంచి జరిగే కాంగ్రెస్ కార్యవర్గంలో చర్చలు జరుగుతాయి.

వచ్చే జనవరిలో

## పాక్ అధ్యక్షు ఎన్నికలు

### మహమ్మద్ అషన్ సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 1

పాక్‌లోని సైనిక ప్రభుత్వం ఆపద్ధర్మ ప్రభుత్వంగానూ,సంరక్షక ప్రభుత్వంగానూ, కొద్దికాలం మాత్రమే వుంటుందనీ జనవరిలో అధ్యక్ష ఎన్నికలు జరుపాలని ఆశిస్తున్నామని వైస్ అడ్మిరల్ సయ్యద్ మహమ్మద్ అషన్ నిన్న యిక్కడ చెప్పాడు.

పాక్‌లో యాహ్యాఖాన్ తరువాత రెండవ సైనికాధికారి సాధ్యమైనంత త్వరలో నూతన రాజ్యాంగం ఏర్పాటుచేయడానికి అవసరమైన వాతావరణం కలిగించడం ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అధికారం బదిలీ చేయడం మా లక్ష్యం "అని ఆయన యిక్కడొక ఇంటర్వ్యూలో అన్నారు.

బ్రిటన్ హోవర్ అంత్య క్రియలకు పాక్ తరపున యీయన హాజరయ్యారు.

## జైపూర్‌లో నల్లజండాల ప్రదర్శన

జైపూర్, ఏప్రిల్ 1

1967 పోలీసు కాల్పులపై జేరీ కమిషన్ నివేదికలను అమలు జరుపాలని కోరుతూ వివిధ ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్మికులు నేడు రాజస్థాన్ శాసనసభముందు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

ప్రతిపక్షనాయకులు అసెంబ్లీముందుఖంకా ధర్నా కొనసాగిస్తూనే వున్నారు. వీరు ధర్నా ప్రారంభించి యిప్పటికి 12 వ రోజు. 5 రోజుల వాయిదాతరువాత శాసనసభ నేడు సమావేశమైంది.

రాజమహేంద్రవరంలో, గిడ్డంగిని స్వాధీనం చేయడమన్న పాలారి రామచంద్రరావనే 35 సంవత్సరాల కార్మికుడు అటకపైనుండి పడి మరణించాడు.

## ఆంధ్ర పట్టణాలలో వినిమయదారుల ధరల సూచికలు

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్రంలోని ఆరు పట్టణాలలో వినిమయదారుల ధరల సూచిక యీ క్రింది విధంగా వుంది. విశాఖపట్నం, రాజమండ్రి. అదోని. వరంగల్లు. శక్కర్‌నగర్, కాగజ్‌నగర్‌లలో హెడ్-బేసు 1960=100 వుంది. ఈ వివరం 1968 జనవరినాటికి సేకరించిన లెక్కల ప్రకారం తేలింది:

| | | |
|---|---|---|
| విశాఖపట్నం | — | 150 |
| రాజమండ్రి | — | 153 |
| అదోని | — | 154-153 |
| వరంగల్లు | — | 167 |
| శక్కర్‌నగర్ | — | 150 |
| కాగజ్‌నగర్ | — | 155 |
| హైదరాబాద్ | — | 172 |
| హైదరాబాద్ బేస్ 1943-44 | — | 100 |
| | — | 378 |

## తిరుగుబాటు నాగాలను నిర్వీర్యం చేయటంలో విజయం

### శ్రీ స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

పెడదోవ పట్టిన తిరుగుబాటు నాగాలను నిర్వీర్యత్వాన్ని చేయటంలో భద్రతా దళాలు విజయం సాధించాయని, నాగా ప్రజల సహకారంవలన ఇది సాధ్యమయిందని రక్షణ మంత్రి శ్రీస్వరణ్‌సింగ్ ఈరోజు లోక్‌సభలో చెప్పారు.

నాగాలాండ్ శాంతి పరిస్థితిని సభలో వివరిస్తూ, విదేశీయుల సహకారంప్రోత్సాహాన్ని ఆశించిన నాగాలకు ఈ పరిస్థితిని వాటిల్లిందనటంలో ఎటువంటి సందేహంలేదని శ్రీ సింగ్ అన్నారు. మన ప్రయత్నాల విజయం వలన తప్పుతోవ పట్టిన వారిని శాంతిమార్గంలో ప్రవేశ పెట్టేందుకు నాగాలాండ్ రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం వుంటుంది. త్వరలోనే నాగాలాండ్‌లో మామూలు పరిస్థితులు నెలకొని, శీఘ్ర అభివృద్ధికి, ఔన్నత్యానికి నాగాలు త్వరలో కృషిచేయగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీస్వరణ్‌సింగ్ తెలియజేసిన సమాచారం ప్రకారం 223 ఆయుధాలను, పెద్దమొత్తంలో సైనిక సామాగ్రిని వశపరచుకోవటం జరిగింది. యిప్పటివరకు పట్టుకున్న తిరుగుబాటు అజ్ఞాత నాగాలలో 170 మంది మోవా అంగామి ముఠాకు చెందినవారు, 53 మంది మంది ఐఆర్‌ఎస్వు ముఠాకు చెందినవారు వున్నారని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియచేశారు.

తిరుగుబాటు నాగాలను పట్టుకోవటంలో భద్రతా దళాలకు, పౌరులు, గ్రామ సేవకులు మంచి సహకారాన్ని అందించారు. చైనా నుండి వచ్చిన నాగాలను గ్రామస్థులు పట్టుకున్న ఉదంతాలు అనేకం వున్నాయని అన్నారు.

పట్టుకున్న నాగాలపై పెట్టిన కేసులను పరిశీలించి న్యాయశాస్త్రం ప్రకారం వారిపై అవసరమయిన దర్యలను తీసుకోవటం జరుగుతుందని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియచేశారు.

## కలకత్తావద్ద శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్

### ఈ సంవత్సరంలో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ఢాకా దృక్పథాన్ని పొరుగు దేశాలకు బాగా వివరించేందుకు కలకత్తావద్ద ఏర్పాటు చేయనున్న అధిక శక్తివంతమైన మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్‌ను యీ సంవత్సరాంతానికి ఏర్పాటు చేస్తారు.

ఈ ట్రాన్స్‌మిటర్ ఏర్పాటుకు రు 3.03 కోట్లు ఖర్చు అవుతుంది. బర్మా, థాయిలాండ్, టిబెట్, సిక్కిమ్, భూటాన్, నేపాల్, ఇండోచైనాలోని కొన్ని ప్రాంతాలకు, తూర్పు మలేషియా ప్రాంతాలకు ఈ ట్రాన్స్‌మిటర్ ద్వారా కార్యక్రమాలను ప్రసారం చేస్తారు.

ఐదు సంవత్సరాల వాణిజ్య ఋణసహాయం క్రింద ఈ ట్రాన్స్‌మిటర్‌కు అవసరమయిన మేజర్ భాగాలు సోవియట్ యూనియన్‌నుండి దిగుమతి అయ్యాయి.

అఫ్ఘనిస్థాన్. ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, పశ్చిమపాకిస్థాన్ దేశాలకువలెనందించి రాత్రి సమయాలలో కార్యక్రమాలను నిర్వహించేందుకుమరొక శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్‌ను రు 2.5 కోట్లతో ఏర్పాటు చేస్తారు. యుగోస్లావియానుండి ఈ ట్రాన్స్‌మిటర్‌కు అవసరమయిన భ

# గుత్తదారులకు కాపలా బంటు కాంగ్రెసు

## — శ్రీ గిరిప్రసాద్ విమర్శ

ఖమ్మం, ఏప్రిల్ 1

దేశంలో 21 సంవత్సరాలపాటు అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వాలు గుత్త పెట్టుబడిదార్లకు బంటుగా యింత కాలం వారిని కాపలా కాస్తూ వచ్చింది. ఇక దాని ఆటలు సాగే రోజులు గతించాయి. దేశంలో వున్న ప్రజా స్వామ్య శక్తులన్నీ ఏకమై యీ ప్రభుత్వాన్ని గద్దెదించి ప్రజా ప్రభుత్వాన్నేర్పరుచుకోవడం ఖాయమని కాపుకొంపల్లె గ్రామంలో ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ నల్లగులగిరి ప్రసాదరావు ఉద్ఘాటించారు.

ఖమ్మంజిల్లా, భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగిన సందర్భంలో గతనెల 24 తేదీన శ్రీ కాపుగొంపల్లి గ్రామంలో గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు మాజీ శాసనసభ్యులు, డివిజన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీమహమ్మద్ తహసీల్ అధ్యక్షత వహించారు. తొలుతజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శులు శ్రీ చుండూరు నర్సింహారావు, శ్రీ రేగళ్ళ చెన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీ ఆళ్ళ గురుప్రసాదరావు (అడ్వకేట్) జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వానిరెడ్డి వెంకటపతి, మదిర తాలూకాసమితికార్యదర్శి శ్రీ నల్లమోతు పిల్లయ్యగారలు తమ సందేశాలిచ్చారు: డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. భూపతిరావు నాయకులకు స్వాగతం చెప్తూ డివిజన్ మహాసభ గావించిన తీర్మానాలను వివరించారు.

తరువాత శ్రీ గిరి ప్రసాదరావు ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

గత 21 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, కూలీ, మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చలేకపోగా అనేక ద్రోహాలు చేసిన ఫలితంగా రైతులుగా వున్నవారు కూలీలుగాను, కూలీలు గర్భదరిద్రులు గానూ అయిపోయారు. భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా అడ్డా కలిగి వున్నా బంజరుకు పట్టాలు ఇవ్వలేదు. అలాగే పడావు పడివున్న అడవి భూములనుగిరిజనులకుయివ్వమని 20ఏండ్లుగా అడుగుతున్నప్పటికీ యీ ప్రభుత్వం ఆ పని చేయలేకపోయింది. ఈ పని చేయడానికి లేకగానా? లేక సిబ్బంది లేరనా అంటే అదే మాత్రంకాదు. పేదప్రజలకు భూములిస్తే వారు చైతన్యవంతులవుతారని, దానివల్ల కాంగ్రెసుకు బంటులుగా వుంటున్న భూస్వాములు, పెత్తందార్లు ఆటలు సాగవనే దుర్బుద్ధితోనే ప్రభుత్వం ఆ పని చేయడం లేదు.

### పెట్టుబడిదార్లకు బంటు

పేద ప్రజల పరిస్థితి అలా వుండగా దేశంలోవున్న గుత్త పెట్టుబడిదార్లందరికీ యీ ప్రభుత్వం బంటుగా వారికి కాపలా తుక్కలాగా పడివున్నది తాతాలు. బిర్లా ఖాంటి కోటీశ్వరుల ఆక్రమణార్జన గురించి విచారణ జరుపుటకు యీ ప్రభుత్వం వెనుకాడు తున్నది.

### తెలంగాణా రక్షణలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ప్రభుత్వం ఏర్పడిన 12 ఏండ్లనుండీ అనాడు తెలంగాణా ప్రజలకు యివ్వబడిన రక్షణలను ఏమార్చడం అమలుజరుపని కారణంగా ఎలాంటిఅభివృద్ధి జరుగలేదు. దాంతోపాటుగా యీ ప్రభుత్వంలో వున్న కాంగ్రెసు మంత్రులు ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతూ ఆంధ్ర ప్రజలను ముక్కచెక్కలు చేయాలని కుట్ర పన్నుతున్నారు. "ప్రత్యేక తెలంగాణా" అనే ప్రమాదకరమైన నినాదాన్ని తెచ్చి తిరిగి ప్యూడలిజాన్ని స్థాపించ జూస్తున్నారు. దీనంతటికి కారణభూతమైన బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు ద్రోహం చేసిన బ్రహ్మానందరెడ్డి యింకెంత మాత్రం పరిపాలనలో వుండరాదని చెప్తూ గిరిప్రసాద్ తన ఉపన్యాసాన్ని ముగించారు.

### కాశిబుగ్గలో రవీంద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రారంభం

వరంగల్, ఏప్రిల్ 1

ఈనెల 27 వ తేదీన వరంగల్ కాశిబుగ్గలో యువకులు రవీంద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్‌ను స్థాపించుకొన్నారు. దీనిని శ్రీ చింత కొమరయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో బార్డు కౌన్సిలర్లు శ్రీయుతులు చింత నర్సింహులు, కోట వెంకటయ్య తదితరులు ప్రసంగించారు.

తరువాత ఈ అసోసియేషన్‌కు అధ్యక్షుడుగా శ్రీ సి. నారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. సారంగపాణి ప్రధానకార్యదర్శిగా శ్రీ గోపే మియా, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు వి. రామమోహన్, మల్లయ్య ఆటల కార్యదర్శిగా శ్రీ ఆర్. కనకమల్లయ్య, గ్రంథాలయ కార్యదర్శిగా శ్రీ కె. బాలరాజు, కోశాధికారిగా శ్రీ కె. కట్టయ్య మరియు ఆర్గనైజర్లుగా శ్రీయుతులు వి. ముత్తిలింగం, పి. సదానందం, శాంతయ్య, కె. సారయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

విజ్ఞాన వికాసం, యువకులను అన్నిరంగాలలో చైతన్యవంతులుగా తయారు చేయుటయే ఈ అసోసియేషన్ ఆశయమని చెప్పబడుతున్నది.

### కోనసీమ ప్రాంతంలో భూగర్భ పరిశోధన

అంబాజీపేట, ఏప్రిల్ 1

తూర్పుగోదావరిజిల్లో కోనసీమలోని పలు ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నూనె, సహజ వాయువులు శాఖవారి ఆధ్వర్యాన భూగర్భ పరిశోధనలు జరుగుతున్నాయి. గత మూడు దినాలుగా ముంగండ ప్రాంతంలోను, అమలాపురం పరిసరాలలోను ఈ పరిశోధనలు సాగాయి. కొన్ని సంవత్సరాల క్రితం రాజోలు తాలూకా తాటిపాక, జగన్నపేట ప్రాంతంలోను, అమలాపురం తాలూకాలోనూ భూగర్భంలో సహజ వాయువులు వున్నట్లుగా కనుగొనబడింది. (వి. వి.)

### అంబాజీపేట వాచ్‌మెన్ హత్యకేసులో ఇరువురు అరెస్టు

[విశాలాంధ్ర విశేష]

అంబాజీపేట, ఏప్రిల్ 1

తూర్పుగోదావరి జిల్లా అంబాజీపేటలోని ప్రభుత్వ కొబ్బరి పరిశోధనా కేంద్రంలో గత నెల 23 వ తేదీ రాత్రి జరిగిన వాచ్‌మెన్ హోరహత్య సందర్భంగా నేరంతో సంబంధం వుందని అనుమానిందబడి పారిపోవున్న సాధనాల వెంకన్న, మందపరిడి అను ఇరువురు వ్యక్తులను అంబాజీపేట పోలీసు వారు సబ్ ఇన్‌స్పెక్టరు తీవ్ర కృషిచేసి ఈ నెల 26న దాకవక్కంగా పట్టుకొన్నారు.

నిందితులిరువురిని అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేటు (అమలాపురం) కోర్టుకు పంపారు.

పోలీసు వారి కథనాన్నుసరించి శేనుకి సంబంధించిన యువార్తాలీ విధంగా వున్నాయి. ఈ నెల 23 వ తేదీరాత్రి దాదాపు 8 గంటల ప్రాంతంలో నిందితులిరువురూ ప్రభుత్వ కొబ్బరి పరిశోధన కేంద్రానికి చెందిన మునలివారి కిస్తున్న కొట్టాపాటి సహాయాన్ని వారికి అందకుండా నైదంపునిలాగ అడ్డుపడుతున్నాడు. యింతవరకు ఆమెకు డబ్బు ముట్టలేదు. దేవరకొండ పోస్టాఫీసునుండి తిరిగి చందంపేటకు వచ్చారు.

### కమ్యూనిస్టు పార్టీకి పెండ్లికానుక

కడప, ఏప్రిల్ 1

కడప తాలూకా ఆలంఖాన్‌పల్లి వాస్తవ్యుడైన ప్రొద్దుటూరి చిన్నపాలయ్య తనకుమార్తె అయిన దానమ్మ వివాహ సందర్భంగా కడప తాలూకా కమ్యూనిస్టు సమితికి రు. 25 లు పెండ్లి కానుకగా సమర్పించారు.

### ఖమ్మం పట్టణ బడ్డీ దుకాణదార్ల విజయం

ఖమ్మం, ఏప్రిల్ 1

ఖమ్మం పట్టణంలోని రోడ్డు ప్రక్కన, దుకాణాలు వున్న ఖాళీ స్థలాలలో అనేకమంది నిరుపేదలు బడ్డీకొట్లు నిర్మించుకొని అనేక సంవత్సరాలుగా జీవిస్తున్నారు. వారికి లోగా మున్సిపల్ కమిటి నిర్ణయించిన టాక్సు తన్న అనేకరెట్లు అదనంగా విధిస్తూ ఇటీవల కార్యదర్శి క్రొత్తగా నోటీసులు జారీచేశారు. ఇంతటి భరింపరాని పన్ను తాము చెల్లించ జాలమని బడ్డీకొట్టు యజమానులు దరఖాస్తులు పెట్టుకున్నారు. కమ్యూనిస్టుపార్టీ తరపున కూడా ఒక మెమోరాండం యివ్వబడింది. ప్రతినిధివర్గం వెళ్లింది. చివరకు కొందరు దుకాణదార్లు కోర్టును వెళ్లికూడా "స్టే" ఆర్డరు తెచ్చారు.

యీ విషయమై ప్రజల్లో గొప్ప ఆందోళన జరుగుతూ పురపాలక సంఘంపైన అసహ్యత ఏర్పడింది.

ఇంత జరిగిన తరువాత కార్యదర్శి దిగి రాక తప్పలేదు. చివరకు పాతఎన్నునే వసూలు చేయడానికి సంకల్పించారు.

అలాగే ఇంక ఇండ్ల పన్నులు విధించడంలో కూడా పేదల ఎడల దారుణంగా ప్రవర్తించి నిరర్థకమైన పన్ను పెంచడానికి పేదవాడు భరింపలేక అనేక యిబ్బందులు పడుతున్నారు పేదలు నివసించే ఇండ్ల పన్నులు కూడా తగ్గించమని ప్రజలు ఆందోళన గావిస్తున్నారు.



కర్నూలుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యాన గత నెల 22వ తారీఖున కలెక్టర్ కార్యాలయం ముందు 'ధర్నా' జరిపినప్పటి దృశ్యం

### అవక తవకలతో కూడిన అశోక్ మెహతా పథకం

(4 వ పేజీ తరువాయి)

పూర్తిస్వేచ్ఛ యిచ్చి చేనేతబట్ట విక్రయరంగ తీవ్ర పోటీని కల్పించింది.

#### సంక్షోభం తీరిందా?

చేనేత వస్త్ర ఎంతహృద్యంగా వ్యవహరించినా చెక్స్‌టైల్ రంగం సంక్షోభం నుంచి తేరుకోలేక పోయింది అనేక మిల్లులు మూయబడి, మార్గాంతరం లేక మరి చేడి గొట్టుకున్నాయి. మూతబడిన మిల్లులను తిరిగి నడిచేయడానికి కేంద్ర పరిశ్రమల - వాణిజ్యశాఖ ఎంతగా ప్రయత్నించినా లాభం లేక పోతున్నది. చివరకు - వాటి యజమానులను బెదిరిస్తూ-ప్రభుత్వ సహాయంతో మిల్లులను స్వాధీనం పూనుకోవాలే వాటిని ప్రభుత్వం తీసుకొనక తప్పదనే స్థితి ఏర్పడింది.

అయినా, ఈ అనుభవాన్ని ప్రభుత్వమూ, పెట్టుబడిదారీవర్గమూ గుర్తించకుండా, మూడవ పంచవర్ష ప్రణాళికలోకూడా తమ పంథానే కొనసాగించాయి. ప్రస్తుతం చెక్స్‌టైల్‌రంగం కార్మిక నిరుద్యోగంతోనిండి సమ్మెలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో వున్నది.

#### అశోకమెహతా ప్లాను

పైగా, చెక్స్‌టైల్ రంగంలో ఏర్పడిన సంక్షోభంతోపాటు చేనేత రంగంకూడా క్లిష్టపరిస్థితికి దిగజారిన నేటి దశలో, శ్రీ అశోక మెహతా ప్లాను మరీ ఆందోళన కలిగిస్తోంది. ఆయన ప్లానుప్రకారం అల్పాదాయంనుండి చేనేత రంగం మట్లాడాలంటే, ఉత్పత్తిని పెగిలపర్చటం ఒక్కటే మార్గమనిన్నీ, అందుకు పవరు మగ్గం ఒక్కటే పరిష్కార సాధనమనీ ఆయన ఉపదేశిస్తున్నారు.

ఈ స్థితిలోఆయనే ఈ క్రిందిప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాలి.

దారిద్రదేశంలో ప్రజల వస్త్ర విని యోగస్థాయిని పెంచుటకై ప్రజాశక్తులు వర్ధిల్లించిన ఆ దేశ సూత్రాలను అమలు పర్చారా?

ప్రజల అదాయాభివృద్ధి పెరిగిందనే అంచనాకు తగిన ఆర్థికాధారం వుంటే, చెక్స్‌టైల్ రంగం సంక్షోభంలో ఎందుకు వచ్చింది?

వస్త్రపరిశ్రమ (మిల్లు - చేనేత) రంగాలను పూర్తిగా ఆధునికం చేయదలచుకున్నప్పుడు - ఈ రెండు రంగాలలోనూ ఏర్పడే నిరుద్యోగానికి మీరు దాక్షత వహించనున్నారా? అందుకు మీరు చూపిన ప్రత్యామ్నాయ ఉపాధి ఎక్కడ?

చేనేత, పవరు మగ్గాల పరిశ్రమగా పరివర్తన చెంది, అధికోత్పత్తి సాధిస్తే దాని విక్రయానికి మార్కెట్టు గ్యారంటీకి మీ ప్లానులో ప్రాతిపదిక ఏమిటి?

ఇత్యాది ప్రశ్నలకు శ్రీ అశోక మెహతా ప్లానులో సమాధానం లభించదు. అందుచేత పవరు మగ్గాలను బలవంతంగా చేనేతవారి నెత్తిన బెట్టాలనీ, అందుకు ఆర్థిక స్తోమత లేని చేనేతవారు స్వీకరించకపోతే, వాటిని ప్రయివేటు పెట్టుబడిదార్ల పరం గావించాలనేది ఆయన కోరిక

అందుచేత చేనేత పరిశ్రమ భవిష్యత్తు దాపు-ప్రభుత్వానికి ప్రమాదం అనన్నమైనట్లు కనబడుతోంది. కాబట్టి, ఈ విషయాన్ని విస్మరించకుండా, చేనేత వుద్యమం తన కర్తవ్య నిర్వహణకు ఉపక్రమించడం అవసరం. ఇందుకు ఏ మార్గం ఆలస్యమైనా రానున్న ప్రమాదానికి మన మే దాక్షత వహించవలసి వస్తుంది. అందుచేత చేనేత పరిశ్రమను పునర్వ్యవస్థీకరించాలనూ, జాతీయార్థిక రంగంలో సముచిత స్థానాన్ని సాధించేందుకూ మన ఆశయ - లక్ష్యాలను రూపొందించుకుని అట్టి కర్తవ్యానికి, పూనుకోవాల్సి వుంది.

#### చేనేత సమస్యలు

చేనేత సమస్యలలో ముఖ్యమైనవి ఉత్పత్తి-విక్రయం - చేనేత కార్మికుల ఆదాయం మొదలగునవి. ఈ ప్రధాన సమస్యలకు సంబంధించి ఇంకా అనేక సమస్యలు ముడిపడి వున్నాయి. చేనేత కార్మికులకు నిరుద్యోగం లేకుండా పూర్తి ఉపాధి కల్పించడం మొదటి కర్తవ్య. ఇందుకు దేశంలోగల వస్త్రోత్పత్తి విభాగాలయిన, చేనేత - బట్టలు మిల్లులు. ఇప్పటి పవరు మగ్గాల రంగాలమధ్య ఉత్పత్తి సమన్వయాన్ని సాధించాలి. పండవస్త్ర ప్రణాళికలు నిర్దేశించిన జాతీయాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణ్యంగా, వస్త్రోత్పత్తి లక్ష్యాలను నిర్ణయించి, ముందుగా చేనేత యొక్క ఉత్పాదకశక్తిమేరకు కోటాను కేటాయించాలి. ఇందుకై మిల్లుల ఆధీనీకరణకూ పవరు మగ్గాల పెరుగుదలకూ అరికట్టక తప్పదు అయితే. నేటి ఆధునిక యుగంలో ఈ పంథా తిరోగమనానికి తాత్కాలికంగా దారితీసినా లేకపోలేదు

అట్టివారికి ఈ దిగువ పరిణామంనుంచి సమాధానం లభిస్తుంది. ప్రస్తుత ఉత్పత్తి దూరం, ప్రజల బట్ట అవసరాల పెరుగుదల పరిణామంలో, చేనేత పరిశ్రమ తన ఉత్పాదకశక్తిని పెంపొందించుకోవలసిన తరుణంలో తప్పక అధునికం కావలసిన అవసరం ఏర్పడుతుంది. అనాడు నిరుద్యోగం లేని ఆధునిక ఉత్పత్తిరంగంగా చేనేత పరిశ్రమ పరివర్తన చెంది, నాటి సాంఘికావసరాలకు తగిన ఆధునిక పరికరాన్ని స్వీకరించకలదు. అంటే నాటి ఆధునిక పరికరం సామాజిక విధిగా రూపొందుతుంది. అందుచేత అట్టి ఆర్థిక - నిర్మాణ వ్యవస్థకు పూనుకుంటే లేకపోవటం, వల్లనే ఈనాడు చేనేతవారు పవరు మగ్గాన్ని వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి చేనేత కార్మికులు వివిధ రిణామ దశలతో సంబంధం లేని పిడి వాదులుకారు. అందుచేతనే, నేటిదశలో వారి ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించడానికి ప్రాముఖ్య మిస్తున్నారు. ఇంతకు మించి మరో మార్గం లేదు.

#### విక్రయ రంగం

ప్రస్తుతం చేనేత కార్మికులు తయారు చేస్తున్న బట్ట నిమిదరకు ఖచ్చితమగు మార్కెట్టు గ్యారంటీలేదు. అందువల్లనే ప్రభుత్వం రిబేటు ప్రోత్సాహాన్నివ్వవలసి వచ్చింది. అయినా, పరిస్థితి దక్కడలేదు. ఇందుకు పైన చెప్పినట్లు ప్రజల ఆర్థిక దుస్థితి కారణం.

ఒకవైపు, ప్రజాక్షుద్ధయానికి పూనుకోవటంలో, ఆర్థిక - సాంఘిక లక్ష్యాలను నెరవేర్చి, వారి బట్ట కొనుగోలు స్థాయిని పెంచటం ముఖ్యం, మరోవైపు చేనేత బట్ట నిమిదరకు సుస్థిర ప్రాతిపదికను రూపొందించాలి, ఇందుకు ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం "స్టేట్ ట్రేడ్" పద్ధతిని సూచించింది. ఈ పద్ధతి ప్రకారం చేనేత కార్మికుల ఉత్పత్తి చేయవలసిన రకాలను ప్రజాభిరుచుల కనుగుణ్యంగా నిర్ణయించి, ఉత్పత్తిఅయిన బట్టను ప్రభుత్వమే టోకు వ్యాపార సరళిలో కొని-ప్రజలకు విక్రయించే యేర్పాట్లు చేయాలి. ఇందుకు చేనేత సహకారసంస్థలను, కేంద్ర చేనేత సహకార విక్రయ డిపోలనూ ఉపయోగించి - వ్యాపారకేంద్రాలుగా పనిచేయించాలి. ప్రయివేటు మాష్టరు వీవర్ల రంగంలో కూడా ఈ పద్ధతిని వర్తింపచేయు సూత్రబద్ధ కార్యక్రమాన్ని రూపొందించాలి.

#### ఆదాయపు గ్యారంటీ

ప్రభుత్వమే చేనేతబట్టల వ్యాపారాన్ని నిర్వహించే కార్యక్రమాన్ని దట్టబద్ధం చేసి నపుడు అన్ని సమస్యలను తనంతతానుగా పరిష్కరించవలసిన అవశ్యకత ఏర్పడగలదు.

#### రిబేటు ఉండాలా?

పైన పేర్కొన్న విధంగా "స్టేట్ ట్రేడ్" పద్ధతి వివిధ రూపాలలో విస్తరించినపుడు, తగ్గిస్తున్న రిబేటును గురించి చేనేతవారు కలలో కూడా తలచరు. అసలు ఈ రిబేటు స్కీమే అనేక వికృత వ్యాఖ్యానాలకు గురైంది.

#### ముగింపు

అందుచేత చేనేతఉద్యమం తన చారిత్రక కర్తవ్యాన్ని ఇకముందు సమైక్య పేరిక నుంచి నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. తరుణ సమస్యల పరిష్కార సాధనకై పోరాడుతూనే, చేనేత పరిశ్రమకు సుస్థిర రక్షణకై పై పథకాన్ని సాధించుకోవటంకూడా మన లక్ష్యం కావాలి. కానీ, ఈ పెట్టుబడిదారీ ప్రభుత్వంలో మన చేనేత వుద్యమం సామరస్యపూర్వక పరిష్కారాన్ని పొందగలదనే ఆశలేదు. అందువల్ల మన రాజకీయ కర్తవ్యాన్ని కూడా జోడించటం అనివార్యం కాగలదు. తత్కర్తవ్యం కొరకు మన చేనేత వుద్యమం జాతీయ రామవక ప్రజాతంత్ర సంఘటనలో భాగంగా సమీకృతం కావాలి. ఇందుకై మనం బహిరంగా కృషి చేద్దాం.

### మండపేటలో 180 మందికి ఇండ్లస్థలాలు

#### సబ్‌కలెక్టర్‌చే పట్టాలు ప్రధానం

మండపేట, ఏప్రిల్ 1

తూర్పు గోదావరి జిల్లా మండపేట పట్టణంలో రాజమండ్రి సబ్‌కలెక్టర్‌చే వుపాలక సంఘం చైర్మన్ శ్రీ చేళ్ళపల్లి రాజు అధ్యక్షతను జరిగిన సభలో 180 మంది గృహవసతి లేని నిరుపేదలకు ఇండ్ల స్థలములకు పట్టాలు ఇటీవల ప్రదానం చేయబడినవి.

సభలో స్థానిక శాసనసభ్యులు శ్రీ వల్లూరి రామకృష్ణచౌదరి మాట్లాడుతూ రాష్ట్రములో ఇండ్ల సమస్య దారాలవున్నదని వెనుకబడిన వర్గాలవారికి గృహవసతి కలుగ చేయాలని స్థానికంగా ఇంకా పెండింగులో వున్న పట్టాలను సబ్‌కలెక్టరు సకాలంలో ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. సబ్‌కలెక్టర్ శ్రీ పి. వి. రావు మాట్లాడుతూ గృహ వసతి లేని వారికి సహకరించుటకు ప్రభుత్వం కృషి చేస్తూ వున్నదని మిగిలిన పట్టాలకు దరఖాస్తు చేసుకొన్న వారికి సకాలంలో పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలియ జేసినారు. పురపాలక సంఘం వుపాధ్యక్షులు శ్రీ పాలంశెట్టి వరసరావున్న వందన సమర్పణతో సభ ముగిసింది.

(వి. వి.)

### 'నెజ్జా' క్రొత్తకార్యవర్గం

నెల్లూరు, ఏప్రిల్ 1

ఉగాదినాడు నెల్లూరు పీపుల్స్ లిటరసీ అసోసియేషన్ వారు సమావేశమై క్రింది వారితో బాటు మరో 7 గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. 1970 జనవరి నెలలో ఆరవ నాటక కళా పరిషత్ వుత్సవములు భారీ ఎత్తున నిర్వహించుటకు తీర్మానించారు.

గౌరవాధ్యక్షులు శ్రీయుత సంజీవరెడ్డి, గౌరవసలహాదారులుగా శ్రీయుతులు పట్టాభి బలరామిరెడ్డి, చెంచురెడ్డి, రామమూర్తి, చెంచురామిరెడ్డి, అధ్యక్షులుగా శ్రీ సుందర రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. ఎం. కె. మెహియుద్దీన్, కార్యదర్శిగా శ్రీ వి. భక్తవత్సలం, సహకార్యదర్శిగా శ్రీ సి. వి. శేషారెడ్డి, కోశాధికారిగా శ్రీ షేక్ మహబూబ్, ఆర్గనైజరుగా శ్రీ యం. మాధవరావు ఎన్నికైనారు.

### మధ్యనిషేధాన్ని రద్దుపర్చాలి

#### చనుబండ బహిరంగసభలో శ్రీ వంకా సత్యనారాయణ డిమాండ్

తిరువూరు, ఏప్రిల్ 1

ఆంధ్రలో మధ్యనిషేధాన్ని రద్దుపర్చి - వచ్చే అదాయంతో రాష్ట్రాభివృద్ధికి పూనుకోవాలని ఉభయ ప్రాంతాల భావసమైక్యతాభివృద్ధి ఇందుద్వారా సాధించాలని తిరువూరు తాలూకా చనుబండలో జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వంకా సత్యనారాయణ డిమాండ్‌చేశారు.

శ్రీరామనవమి సందర్భంలో గతనెల 28 రాత్రితిరువూరుతాలూకా చనుబండగ్రామంలో జరిగిన బహిరంగ సభకు 6 వేల మంది హాజరయ్యారు.

శ్రీ వంకా సభనుద్దేశిస్తూ ఇలా అన్నారు:

కాంగ్రెస్ నాయకత్వం వద్దన్నా ఆంధ్ర ప్రజా వుద్యమం కమ్యూనిస్టుపార్టీ కృషివలన ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. తర్వాత తెలంగాణా కాంగ్రెసు నాయకులు అడుగడుగునా కమ్యూనిస్టు పార్టీ అన్నిటా ఆ ప్రాంతంలో బలంగా వుండి విశాలాంధ్రను సాధించడానికి వుద్యమాన్ని నడిపింది.

విశాలాంధ్ర ఏర్పడింది. 12 సంవత్సరాలు కాంగ్రెసు పరిపాలన సాగింది. 1956 పెద్దమనుషుల ఒప్పందం భగ్నపర్చబడింది. తెలంగాణా నిధులు, తెలంగాణాకు ఖర్చు చేయబడలేదు.

కాని కొందరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల సాధనకు ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని లేవదీశారు. ఆంధ్ర-తెలంగాణా ప్రాంతీయ విద్వేషాన్ని రెచ్చగొట్టారు. ఒకరి నొకరు అపార్థంచేసుకొని స్థితికి దిగజారారు. దాని వాస్తవం 12 సంవత్సరాల పరిపాలన చేసిన కాంగ్రెసు ప్రభుత్వం ఇందుకు కారణం.

విశాలాంధ్రను విచ్ఛిన్నం చేయడానికి స్వతంత్రపార్టీ యితర రాష్ట్రీయ వర్గాల కుట్రలను గ్రహించి ప్రజలు సమైక్య వుద్యమద్వారా విశాలాంధ్రను కాపాడుకోవాలి.

తర్వాత కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వ దుష్ట పరిపాలన పరాకాష్ఠనే ఆంధ్ర తెలంగాణా ప్రాంతీయ తగవులని చెప్పారు విశాలాంధ్ర సమైక్యతను సాధించడానికి కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దె దించవలసి అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానాన్ని నిశితంగా విమర్శించారు. దేశంలో పెరిగిన నిరుద్యోగ సమస్యను వివరిస్తూ విద్యావంతులంతా సమైక్యంగా పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు పోరాడాలన్నారు. కమ్యూనిస్టుపార్టీ పోరాటంతో నడిపే జాతీయ ప్రజాతంత్ర వుద్యమంలో పాల్గొనవలసిందిగా రైతులకు, వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఉపన్యాసాల అనంతరం వుయ్యూరు సెంటర్ ప్రజానాట్యమండలివారు మాతృభూమి నాటకాన్ని ప్రదర్శించారు.

## రేడియో

గురువారం ఏప్రిల్ 3

శక 1891 ★ చైత్ర 13

### విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని: నామావళి. కొంకణి భక్తిగీతాలు; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 పాలంపసులు 7.00 తె. వా; 7.15 సంగీత శకలు (సినియర్లకు); 7.30 సంస్కృత పాఠము హైదరాబాదీ; 7.45 సుబద్ధ సంగీత్; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 మతతూడు వెంకటేశ్వర దంపతులు: నాదస్వరం; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 తి. రమాదేవి. తి. ఇందిర; 1.30 ఆం. వా; 1.40 పసిడిపంటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 మతతూడు వెంకటేశ్వర దంపతులు: నాదస్వరం; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 గ్రామలక్ష్మి: 6.30 చిత్రతరంగిణి; 7.00 తె.వా; 7.15 వందేమాతరం; 7.45 లలిత సంగీతం; 8.00 ఉభయకుశలోపరి; 8.15 రేడియో వార్తాహారిని; 8.25 గానసుధ; 8.35 ఈరోజు పార్లమెంటులో; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 లలిత సంగీతం; 9.30 డిబేటు 10.00 తి. రమాదేవి. తి. ఇందిర; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

### హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

62.50 మీ (4800 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం. 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 సంగీత శకలు; 7.30 సంస్కృత పాఠము; 7.45 గానసుధ; 7.55 సూక్తి ముక్తావళి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. వలే; 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 శకుంతలా చెల్లప్ప; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం.వా; 6.05 ప్రాం. వా; 6.15 ఉర్దూలో కార్యక్రమం: (హైదరాబాద్ - కడపలు మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు; 6.30 బాలవిహార్; 7.00 తె. వా; 7.15 పురాణ కాలక్షేపం - లంకాదహనం; 7.30 లలిత సంగీతం - శర్మ. పద్మప్రియ. 7.45 అంగ్లమున: 8.00 మీరుకోరినపాటలు; 8.30 పరిచయ పత్రం; 8.45 జానపద గేయాలు; 8.46 హిం; వా: (కడప; విశాఖపట్టణాలు మాత్రము); 9.00 ఆ. వా; 9.15 వాద్యసంగీతం; 9.30 డిబేట్; 10.00 శకుంతలా చెల్లప్ప; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

### కడప

333 3 మీ. (900 కిలోసైకిళ్లు)

సా॥ 6.55 నుండి రాత్రి 10.35 వరకు శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

### విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్లు)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

### హైదరాబాద్ (బి)

293 మీ. (1060 కిలోసైకిళ్లు)

ఉదయం: 6 30 వందేమాతరం; 6.40 ఆం. వా: 6.45 సుప్రభాతం సంగీతం 7.00 వి. ఆర్. అత్వాలె - ఖయూర్; 7.3; ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 బోటిఖాన్ - అబ్దుల్; 2.10ఉ. వా: 2 20 యూనస్ హుస్సేన్‌ఖాన్; 2.50 సుగంధసంగీత్; 3.00 ప్రసారసమాప్తి.

రాత్రి: 8.00 సుబద్ధ సంగీత్; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 బోటిఖాన్-అబ్దుల్; 8.35 ఈ రోజు పార్లమెంటు; 8.45 హిం. వా: 9.00 చిత్రపటసీమ; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమము; 10.00 వి. ఆర్. అత్వాలే - ఖయూర్; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

### మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి. పి. సుశీల; 7.30 అయ్యార్ కృష్ణన్, తిరువాడాపుబ్బరాయులు - వయోలిన్, వుదాస్ ఎ. కన్నన్ - మృదంగం, ఉమయాబ్బ

# విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 2 బుధవారం


## ఇదేమి తాటస్థ్యం?

ఉత్తరవియత్నాంకు ఆయుధాలు సప్లయిచేసే సోవియట్ విమానాలను భారత్ భూభాగం మీది నుండి పోనిచ్చేది లేదనీ, ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని అనుసరించే ఇలా చేస్తున్నామని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ ప్రకటించటం విడ్డూరంగా వుంది.

భారత్ మీదుగా ఉత్తర వియత్నాంకు ఆయుధాలను సప్లయి చేయనున్నట్లు సోవియట్ అనలింతవరకు భారత్‌ను కోరలేదు. లోగడ ఈ విధమైన సప్లయిజరగలేదు. సోవియట్‌పై ఏదో విధంగా దుమారం లేవగొట్టాలని జనసంఘానికి చెందిన సభ్యులు లేవదీసిన ప్రశ్నలతో ఈ ఉదంతం ప్రస్తావన కొచ్చింది.

నిజానికి ఆలోచించవలసిన సమస్య ఇది కాదు. దక్షిణ వియత్నాంకు భారత్‌లోని కొన్ని ప్రయివేటు కంపెనీలు ట్రక్కులను, మందులను సంపుతుంటే, భారత్ ప్రభుత్వం ఎందుకు అనుమతించింది, అనేది అసలు సమస్య. దక్షిణ వియత్నాంకు ఆయుధ సామాగ్రి భారత్ నుండి నేరుగా అందించటమేనా భారత తటస్థ విధాన విశేషం.

వియత్నాం పట్ల మొదటి నుండీ, భారత ప్రభుత్వం ఈ విధమైన అవమానకరమైన పక్షపాత వైఖరినే అవలంబిస్తున్నది. తటస్థత పేరుతో ఉత్తర వియత్నాంకు అన్ని సరఫరాలు బంద్ చేస్తూ దక్షిణ వియత్నాంకు మాత్రం చాటుమాటుగా అనేక విధాల సాయం అందుతుంటే, అనుమతిస్తున్నది.

వియత్నాం అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కు భారత దేశం అధ్యక్షురాలు. జెనీవా ఒప్పందాలు అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత ఈ దృష్ట్యా భారత్‌పై ప్రత్యేకంగా ఉంది. దక్షిణ వియత్నాంలోకి విదేశీ సేనలేవీ ప్రవేశించరాదని, ఒక నిర్ణీత కాలంలో అంతర్జాతీయ అజమాయిషీ క్రింద ఉభయ ప్రాంతాలలోను ఎన్నికలు జరగాలనేది ఆ ఒప్పందంలోని ముఖ్యాంశాలు. ఈ ఒప్పందాన్ని బాహాటంగా ఉల్లంఘించి సేనలను పంపించి వియత్నాం మారణహోమాన్ని అమెరికా సృష్టించింది.

ఇంత జరిగినా, అమెరికా దురాక్రమణను ఇండియా ఏనాడు బహిరంగంగా ఖండించలేదు. ఆచరణలో ప్రతి సందర్భంలోనూ, అమెరికా దురాక్రమణకు పరోక్షంగా తోడ్పడే వైఖరినే అవలంబిస్తున్నది. దినేశ్‌సింగ్ తాజాగా ఇచ్చిన సమాధానం అప్రతిష్టాకరమైన ఈ వైఖరికి అనుగుణంగానే వుంది. ఇది తాటస్థ్యంకాదు. తాటస్థ్యం మునురులో సామ్రాజ్యవాదులకు లొంగుబాటు ప్రదర్శించటమే.

## అధికార అలసత్వంవల్ల వేలాది ధనం దుర్వ్యయం

### శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఖర్చు పద్దుపై సెనేట్ సమావేశంలో పలువురి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, ఏప్రిల్ 1

అధికార అలసత్వం మూలంగా తిరుపతి విశ్వవిద్యాలయానికి చెందిన వేలాది ధనం దుర్వ్యయం, అపహరణ జరిగినట్లు, ఆడిట్ నివేదికపై సెనేట్ సమావేశంలో ఇటీవల జరిగిన చర్చల్లో స్పష్టమయింది.

విశ్వవిద్యాలయ ఖర్చు తీరుపట్ల పలువురు సభ్యులు అసమ్మతి తెలిపారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య పున్నయ్య లయ అధికారులు దర్యాప్తు జరపగా శ్రీ నాయుడు తన భార్యచేత విశ్వవిద్యాలయానికి ఆ ధనానికిగాను ప్రామిసరీ నోటు వ్రాయించినట్లు చెబుతున్నారు. ముందుగా వివరాలు తెలుసుకోకుండా ఇటువంటి తప్పులు ఎందుకు చేశారని శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి గట్టిగా ప్రశ్నించారు.

విద్యార్థుల హాస్టల్సు చాలా అధ్వాన్నముగా కాకపోయినప్పటికీ కంటే మరీ అశుభ్రముగా వున్నవని ఇటీవల ఇచ్చే ఆహారం వసూలు చేయు చార్జీలకు సంబంధం లేకుండా వున్నదని, ఆ హాస్టలునందు కంప్లయింటులు పుస్తకములుగాని, సూచనల రిజిష్టర్లుగాని, ఎందుకు వుంచుటలేదో తనకు అర్థంకాయందా వున్నదని శ్రీ కె. విశ్వనాథరెడ్డి విమర్శించారు.

### తగాదాలు

విశ్వవిద్యాలయ అవరణ ప్రక్కన యు 11.42 శెం. భూమినిరూ. 98640 లకు శ్రీ కువ్వ సిద్ధయ్యవద్ద విశ్వవిద్యాలయ అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం శ్రీ వి. గోపాలకృష్ణయ్య ఈ కొనుగోలు చెల్లదంటూ కోర్టులో దావా వేశారు. ప్రస్తుతం కేసు నడుస్తున్నది. ముందుగానే పూర్తి వివరములు తెలుసుకోకుండా ఇటువంటి కొనుగోళ్ళు ఎలా చేశారని శ్రీ లక్ష్మీనారాయణ (అనంతపురం) ప్రశ్నించారు. విశ్వవిద్యాలయము ప్రక్కనే పేరూరువద్ద యు. 2.77 శెం. భూమిని విశ్వవిద్యాలయంవారు శ్రీ కె. రామచంద్ర నాయుడువద్ద రు. 24930/-లకు కొనుగోలు చేశారు. (ఈ నాయుడు ఈ విశ్వవిద్యాలయమున సెనేటు సభ్యుడు) తన భూమిని తనకు తెలియకుండ విశ్వవిద్యాలయం వారు కొనుగోలు చేయుట న్యాయము కాదంటూ ఒక ముస్లిం వ్యక్తి కోర్టులో కేసు వేశారు. విశ్వవిద్యారావు తెలిపారు.

# చేనేత రంగంలో తీవ్ర సంక్షోభం : నివారణకు 'స్టేట్ ట్రేడ్' పద్ధతే శరణ్యం

**1969** మార్చి 28 నుండి అఖిలభారత చేనేత వారోత్సవాల 15 వ వార్షికోత్సవం జరిగింది. అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములవద్దనూ, వాటి నేస్తుడిపోలవద్దనూ, అలానే రాష్ట్ర చేనేత సహకార సంఘాల (ఆంధ్ర హైద్రాబాద్)కు చెందిన నేస్తు డిపోలవద్దనూ, రంగురంగుల జండాలను అలంకరించి, స్థానికంగా చేనేతసభలు జరపడం, బోర్డులద్వారా, చేనేత వస్త్ర వినియోగదార్లకు కొనుగోలు ప్రోత్సాహం కల్గించటం, కొంత వేతుక చేగాడు, బట్ట విడుదల ప్రోత్సాహానికై కొనుగోలు దార్లకు రూపాయికి 10 నయాపైసలు వెచ్చలో రిబేటును ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమం యొక్క అంతర్యం: చేనేత పరిశ్రమ ప్రకారణతో స్వయంసమృద్ధిని పొందుటకు దోహదం కల్గుతుందనే ధారణ(ప్రభుత్వ విశ్వాసానికి క్రియారూపం మాత్రమే!

గత 14 సంవత్సరాల అనుభవం చూస్తే పరిస్థితి ఆశాజనకంగా లేదు. చేనేత పరిశ్రమ నానాటికీ క్షీణ రూపం ధరిస్తోంది, ఇందుకు మనం 1953-54 సెన్సు ప్రణాళిక కార్యక్రమంనాటినుండీ పరిశీలించవలసి ఉన్నది.

### సెన్సు ప్రణాళికలు

ఈ ప్రణాళికలవల్ల చేనేత సహకార సంఘాలకు 1953 నాటి వంకోభంనుంచి కొంగించేందుకు గాను అప్పులు ఇవ్వబడినాయి, ఉత్పత్తిపరికరాలు సరఫరా చేయబడ్డాయి. రంగుల కార్ఖానాలకు ఆర్థిక సహాయం లభించింది. చేనేతబట్ట విదులకు రిబేటువంటి ముఖ్యమగు ప్రోత్సాహం పథకం అమలు జరిగింది. అదేవిధంగా ఆంధ్ర - హైద్రాబాద్ స్టేట్ సొసైటీల కేంద్రసంస్థలకు కూడా అనేక విధాలుగా పెద్దమొత్తాలు పెట్టుబడులు గ్రాంట్లుగానూ లభించాయి. ఇంకా ఆంధ్రప్రదేశ్‌లో కోఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్సు నిర్మాణానికి సహాయం ఇవ్వబడింది. ఈవిధంగా ఇంతవరకూ కొన్ని కోట్ల రూపాయల మొత్తాన్ని చేనేత పరిశ్రమాభివృద్ధికి వినియోగింపబడి పైన పేర్కొన్న విధంగా రాష్ట్రంలోనూ, దేశంలోనూ విస్తృత ప్రచారం జరిగినప్పటికీ, నేటి పరిస్థితి ఎలా వుంది?

### ప్రస్తుత పరిస్థితి

ఇంతకాలంగా అనేక విధాలుగా చేనేత అభివృద్ధి నిధులను వినియోగించిన తరువాత, ఈనాడు చేనేత సహకార సంఘాలు 100 కి 85 వరకూ పూర్తిగా మూసుకుపోవున్నాయి. తక్కిన 15 లోనూ వాటి సభ్యులందరికీ, పూర్తి పని కల్గించలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాయి. సొసైటీలు మూత కారణంగా ప్రయివేటు మాస్టరు వీవర్లవద్ద చేనేత కార్మికులు పని చేయక తప్పలేదు. ఒకప్పుడు నూటికి 80 వంతులు ఉత్పత్తిని చేస్తూ, వాటి లాభాలనుంచి స్వంతభవనాలను నిర్మించుకున్న ప్రాథమిక సొసైటీలు. ఈనాడు వాటి ఆస్తులను పూర్తిగా కోల్పోయిన దుర్గతికి దిగజారాయి. అనేక సొసైటీలు తమ స్వంత భవనాలను సహితం అమ్మి అప్పులు తీర్చుకోవలసివచ్చింది.

ఇక: మన రాష్ట్రంలోని కేంద్ర చేనేత సొసైటీలు (ఆంధ్ర-హైద్రాబాద్) కూడా విపరీతమగు నష్టాలపుగుర్రై, లక్షలకొంది డబ్బుహరించిపోయింది. అలానే, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు పరిస్థితి కూడా తయారైంది. లాభాలు వచ్చే రోజుల్లో ప్రాథమిక సొసైటీలు కూడబెట్టిన నిధులనుంచి, ఈ కేంద్ర సంస్థలకు అనేక లక్షల రూపాయలు షేర్లుగా ఇస్తే, అవి ఈనాడు పూర్తిగా హరించుకుపోయినట్లు తేలింది.

ఈ విధంగా చేనేత సహకారోద్యమం పూర్తిగా పతనం కాబడి, చివరకు, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు ఇవ్వవలసిన వేలాది అప్పులు భారంతో మిగిలివాటినిరీర్చేగత్యంతరంలేకవేధింపబడుతూన్నది. నేటి దుస్థితికిగల మూలకారణాలను పరిశీలించటం

శ్రీ

**అల్లక తాతాచార్యులు**

ద్వారా చేనేత పరిశ్రమ భవిష్యత్తుకు మార్గాన్ని అన్వేషించి, జాతీయార్థికరంంలో చేనేతకు సముచిత స్థానాన్ని పొందటం చేనేత ఉద్యమకర్తవ్యం.

### నూతన వస్త్రవిధానం

1956-57 రెండవ పంచవర్ష ప్రణాళిక ముగియబోతున్నదనగా సుప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్తలు దేశయొక్క ప్రగతిపథం గురించి క్రింద విధంగా వ్యక్తంచేశారు.

"భారతదేశం పారిశ్రామికాభివృద్ధిని శీఘ్రగతిని సాధించవలసిన అవసరాన్ని గుర్తించి, భారీ యంత్ర పరిశ్రమలనూ, కీలక పరిశ్రమలనూ త్వరితంగా నిర్మించాలి. అదే సమయంలో, విస్తార జనబాహుళ్యం గల మనదేశంలో ప్రజల వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలను యంత్రమయం చేయడానికి తొందర పడకుండా, నిరుద్యోగ నిర్మూలనదృష్ట్యా, మానవ శ్రమను పూర్తిగా వినియోగించాలి."

ఇందుకు నిదర్శంగా, భారత ప్రభుత్వం నిరంతరంగా వ్యవహరించింది. నిరుద్యోగ నిర్మూలనా కృషికి సంబంధించిన ప్రణాళికా సూత్రాలను పార్లమెంటు ఆమోదించినప్పటికీ. మరింత నిరుద్యోగాన్ని పెంచేవిధంగా తన నూతన వస్త్రవిధానాన్ని ప్రవేశపెట్టింది. చెక్స్‌టైల్ పరిశ్రమను ఆధునికంచేయటం అధికోత్పత్తి వస్త్రలక్ష్యాలను సాధించటం. ధ్యేయంగా పెట్టుకున్నది. ఇట్టి వస్త్ర వసతిని సమకూర్చి నందుకు ప్రభుత్వాన్ని పెట్టుబడిదారీ చెక్స్‌టైల్ పరిశ్రమాధిపతులు ప్రశంసలు కురిపించారు.

అయినా, కార్యక్రమంలో వారు వన్నినడిచ్చులో వారుకూడా చిక్కుకున్నారు. ప్రణాళికలో పొందుపర్చిన జాతీయాదర్శాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన కార్యక్రమం అసలు జరగలేదు. ఏ ఆసంఖ్యాక ప్రజల ఆదాయాభివృద్ధికి మూల సాధనంగా చెప్పబడినవో అట్టి సంస్కరణలను గాలికి వదిలాడు. పైగా అనేకరకాలైన ఆర్థిక భారాన్ని ప్రజల నెత్తిన మోపాడు. అందువల్ల అల్పాదాయంనుంచి అధికాదాయానికి మార్గం అగ్యమైంది భారం పెరిగిన ప్రతుపలో. జీవితావసరాలను తీర్చుకోలేని స్థితి కల్గింది తత్కారణంగానే. బట్టల వినియోగస్థాయిసూడా అనుదినన్నట్లు పెరగలేదు, ఈ స్థితిలో అధునిక వస్త్రోత్పత్తిలో మాత్రం అధికంగా పెరిగాయి. 1961 నాటికి బట్టలమిల్లుల పరిశ్రమలోనూ రు. 30 కోట్లు పెట్టుబడిపెట్టి, సాలీన 544 కోట్ల గజాలు ఉత్పత్తికి చేయనట్లుచేస్తే, ప్రణాళికలో చెప్పినట్లు భూసంస్కరణలవల్ల అధికాదాయాన్ని సాధిస్తే, ఒడుపుడుకులు లేకుండా చెక్స్‌టైల్ రంగం ఉండగలదని ప్రణాళిక ముసాయిదా సృష్టంచేయగా, అధికాదాయ దుర్వులు లేకుండానే, 1961 నాటికి చేపకోవలసిన వస్త్రోత్పత్తి లక్ష్యాన్ని 1957 లోనే రు. 30 కోట్లకు బదులు రు. 60 కోట్లు వెచ్చించి పూర్తిచేశాడు. శత్రువితంగా కొనుగోలేని సామాజిక జీవితం చెక్స్‌టైల్ రంగానికి ఎదురుతిరిగి చెక్స్‌టైల్ రంగం వస్త్రుల్వల సంక్షోభంలో మునిగింది.

### చేనేతపై దాడి

చెక్స్‌టైల్ రంగం తన సంక్షోభంనుంచి బైట పడేందుకు అనేక మార్గాలను అన్వేషించింది. ప్రభుత్వాన్ని వత్తిడి చేసి అనేక రాయితీలను పొందింది. ఉత్పత్తి సుంకాలవంటి పన్నుల తొలగింపువ్వారా పెద్ద మొత్తాలను మిగుల్చుకున్నది అంతటితో తృప్తి చెందక, జాతీయ మార్కెట్టులో తన గుత్తాధిపత్యాన్ని పెంచుకోవటానికై, చేనేత పరిశ్రమపై దాడికి ప్రభుత్వాన్ని ఉసిగొల్పింది. చెక్స్‌టైల్ కోటీశ్వరులకు గులాంగా ప్రభుత్వం,చేనేతకు అంతకు పూర్వంగల సదుపాయాలను క్రమంగా అరికడుతూ వచ్చింది. రెండవ ప్రణాళికలో రు. 180 కోట్లు చేనేతకు వినియోగించాలని నిపుణులుచేసిన సూచనను కాలరాచి, రు. 50½ కోట్లు మాత్రమే కేటాయించి, అదికూడా పూర్తి వినియోగానికి పూనుకోలేదు. పైగా, చేనేతకు ముడిసరకులు దరలు, కంపోజిట్ మిల్లులకు సరఫరా కాబడే రేట్లతో సమన్యయం కాబడేవరకూ, చేనేత బట్ట అమ్మకంపై రిబేటు ఇవ్వాలన్న నిర్ణయానికి విరుద్ధంగా, రిబేటును దఫదఫాలుగా తగ్గించింది. చేనేతపై ఇట్టి ప్రతికూల వర్తనలు తీసుకోవటంతోపాటు బట్టల మిల్లులు "కట్‌ప్రైస్" పేరుతో ఉత్పత్తి సుంకాలు లేకుండా మార్కెట్టులో అమ్ముకునేందుకు

[మిగతా 3 వ పేజీలో]

## సమన్లు పంపడం దౌత్య సూత్రాలకు విరుద్ధమట

న్యూఢిల్లీ మార్చి 31

సి.ఐ.ఏ ఏజంటు డాన్‌స్మిత్ సమూనా సంతకం ఢిల్లీ హైకోర్టులో హాజరుపర్చమని కోరడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు దౌత్య ప్రమాణాలకు విరుద్ధమని ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం వేర్కొన్నట్టు విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు రాజ్యసభలో చేర్కొన్నారు.

స్మిత్ సంతకం హాజరుపర్చమని ఢిల్లీ మేజిస్ట్రేటు పంపిన సమన్లను అమెరికా రాయబార కార్యాలయం తిరస్కరించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ విషయమై కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ భూపేష్ గుప్తా ప్రస్తావనకు తెచ్చిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి శ్రీ సింగ్ పైవిధంగా సమాధాన మిచ్చారు.

డాన్ స్మిత్ సమూనా సంతకం కావాలని ఢిల్లీ మేజిస్ట్రేట్ పంపిన సమన్లను విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ రెండుపార్లు అమెరికా రాయబార కార్యాలయానికి పంపడం జరిగిందని శ్రీ సింగ్ తెలియ జేశారు.

అమెరికా రాయబార కార్యాలయ సిబ్బందిలో సభ్యుడుగా డాన్ స్మిత్ 1954 నుంచి 59 వరకు పనిచేశాడు.

మేజిస్ట్రేటు పంపిన సమన్లను రాయబార కార్యాలయం సమాధానమిస్తూ, ఆమోదించబడిన అంతర్జాతీయ దౌత్య ప్రమాణాలకు ఇది విరుద్ధమని, ఇటువంటి సమన్లు పంపడం కాని, రాయబార కార్యాలయంలోని పైళ్ళలో నుంచి పత్రాలను కోరడంగాని జరగకూడదని పేర్కొందని శ్రీ సింగ్ తెలియజేశారు.

### శ్రీ భూపేష్ గుప్తా విమర్శ

ఈ విషయంపై మంత్రి ఇచ్చిన సమాధానం చాలా అసంతృప్తిగా వుందని శ్రీ భూపేష్ గుప్తా విమర్శించారు. డాన్‌స్మిత్ సంతకం ఇవ్వకపోతే అమెరికా రాయబార కార్యాలయం సమన్లను తిరస్కరించకూడదని, దేశంలో గూఢచారి కార్యకలాపాలను సాగించడానికి మనం దౌత్యస్వేచ్ఛను ఇచ్చేదని ప్రశ్నించారు.

గూఢచారి దర్యలు సాగిస్తున్న రాయబార కార్యాలయాలకు దౌత్య స్వేచ్ఛనీయగూడదని శ్రీ మోహన్ ధారియా పేర్కొన్నారు.

బ్రిగేడియర్ సేన్‌కు, ఒక న్యాయవాదికి అమెరికా రాయబార కార్యాలయం డబ్బు ముట్టజెప్పుతున్నదని ఆరోపించ బడిందని. ఈ అభియోగంపై ప్రభుత్వం విచారణ జరిపి అని ఎంతవరకు నిజమో తెలుసుకోవాలని శ్రీ అర్జున్ ఆరోరా డిమాండ్ చేశారు.

గత బుధవారం హిమాచల్ ప్రదేశ్‌లోని రోహాంగ్ దారిని దాటుచుండగా మంచులో చిక్కుకొని ఒక స్త్రీతో సహా 8 మంది మరణించారు.

## కడపజిల్లా ఎరువుల కుంభకోణం

### ఉన్నత పదవుల్లోని వారి లాలూచీ

కడప, ఏప్రిల్-1

కడప జిల్లాలో అనేకమందికి రసాయనిక ఎరువులు ఎర్పాట్లు యిచ్చినారు. జిల్లాలో రసాయనిక ఎరువుల కొరత తీర్చడానికి అందరికీ అందుబాటులో వుండాలనే వుద్దేశంతో పర్మిట్టుదార్లు దిగుమతిచేసుకునే ఎరువులు తమవద్ద స్టాకు లేకున్నా వున్నట్లు జిల్లా అగ్రికల్చరల్ డి. ఎ. ఓ. గారి సంతకాలు సర్టిఫికెట్టుదార్లు బిల్లులపైన చేయించుకొని ఓడరేవులోనే పర్మిట్లను బిల్లులను అమ్మివేసి డబ్బు సంపాదించుచున్నారని అనేక వదంతులు వ్యాపించి వున్నాయి. ఈ సులభ సంపాదనకు ఎక్కువమంది ఎగబడుచున్నారని కూడా అంటున్నారు.

కేంద్ర అహారశాఖ మాత్యు నికి ఈ అన్యాయాన్ని నివారించాలని కడప పార్లమెంటు సభ్యుడు శ్రీ పై. ఈశ్వరరెడ్డి లేఖ వ్రాసినారు. అధివేశనంలో దినపత్రికలలో కూడా వచ్చింది.

అందులోని సంగతికోణం అరికట్టాలని, పర్మిట్లు అక్రమంగా అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టరును నియమించినారు, ఈయనను నియమించి నప్పటినుండీ పర్మిట్లదార్ల సంఖ్యం గడవలేదు. పర్మిట్లుదార్లందరు వ్యవసాయ మంత్రి, డైరెక్టరుకు మోర పెట్టుచున్నారట. అప్పటికి డిప్యూటీ డైరెక్టర్ లొంగలేదనీ. సంధ్యాల అగ్రికల్చరల్ పారంకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తెలియుచున్నది.

ఎందుకంటే ఈయన ఇక్కడనే వుంటే పర్మిట్లదార్ల అటలు సాగవని ఒదిలి అయితే డి. ఎ. ఓ. గారితో బిల్లులపైన సంతకాలు చేయించుకోవచ్చునని. పర్మిట్టుదార్లు ఆశించుచున్నారు.

ఎంత స్టాకు తరలించింది విచారణ జరిపితే తేటతెల్లమౌతుంది. రసాయనిక ఎరువులు పర్మిట్ల పరిశీలన డిప్యూటీ డైరెక్టరును ఎందుకు బదిలీ చేసినారో విచారణ చేయించుతారని ఆశించవచ్చునా? లేక ఈ పరిలాటకానికి అందరు గురికావలసిందేనా?

## కొత్తగూడెం కమ్యూనిస్టుపార్టీ శాఖా సమావేశాలు

కొత్తగూడెం, ఏప్రిల్ 1

ఖమ్మంజిల్లా కొత్తగూడెంలో మేజర్ లైన్ శాఖా పార్టీ సభ్యుల సమావేశం శ్రీ నరసయ్య అధ్యక్షత మార్చి 23 న జరిగింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ గుడ ప్రసాదరావు సమావేశానికి హాజరై జాతీయ, అంతర్జాతీయ సమస్యలు, పార్టీ నిర్మాణం, విశాలాంధ్ర పత్రిక పెంపుదల గురించి విపులంగా వివరించారు.

శ్రీ అమీర్‌ఖాన్ కార్యదర్శిగా, శ్రీ నూతి నర్సయ్య, కుప్పారామలు సహాయ కార్యదర్శులుగా, శ్రీయుతులు పి. కృష్ణమూర్తి, లక్ష్మయ్య, యస్. నర్సయ్య, రామణమ్మ సభ్యులుగా కమిటీ ఎన్నుకున్నారు.

## మేదలబస్తీశాఖా సమావేశం

కొత్తగూడెంలో మేదలబస్తీశాఖా పార్టీ సభ్యుల సమావేశం శ్రీ పుట్టా రాములు అధ్యక్షతన మార్చి 23 న జరిగింది. శ్రీ గుడ ప్రసాదరావు రిపోర్టు ఇచ్చారు.

శ్రీ చింతల సాయిబు కార్యదర్శిగా, శ్రీ పుట్టా రాములు సహాయ కార్యదర్శిగా, శ్రీయుతులు యాదగిరి చింతల సుబ్బారావు బంటు కొమరయ్య సభ్యులుగా కమిటీ ఎన్నుకొనబడినది.

## రామవరం శాఖా సమావేశం

కొత్తగూడెంలో రామవరం శాఖా పార్టీ సభ్యుల సమావేశం మార్చి 23 న జరిగింది. సమావేశానికి అయిలయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ ముజుకుంట్ల బాలయ్య, కార్యదర్శిగానూ, శ్రీ పులుగు కృష్ణారెడ్డి సహాయ కార్యదర్శిగానూ శ్రీయుతులు పి. రాజేశ్వరావు, కె. వెంకటేశ్వర్లు. యం. అయిలయ్య, బి. కొమరయ్య, బి. కృష్ణస్వామి. గుత్తుల సూర్యనారాయణ. అబ్బులాగని, శ్రీ పోతరాజు పట్టు, శ్రీ దాట్ల దండ్రయ్య, వీర్లపాల వెంకటేశ్వర్లు. శ్రీ విశ్వనాథం. శ్రీ ఆకి నారాయణ, కనుకుంట్ల వీరం సభ్యులుగా కమిటీ ఎన్నుకొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ

డెహ్రాడూన్, మార్చి 31

నాలవ ప్రణాళిక కాలంలో హిమాచల్ ప్రదేశ్‌లో ప్రయివేటు రంగంలో రు. 22 కోట్ల వ్యయంతో ఒక క్రొత్త వెదురుమిల్లును నిర్మించడానికి తలపెట్టబడింది.

రాష్ట్ర అటవులు, పరిశ్రమల మంత్రి శ్రీ మమ్మదేవ్ ఈ ఫ్యాక్టరీ ఏటా 60 వేల టన్నుల వెదురును తయారు చేస్తుందని తెలియజేశారు.

## కొత్తపేట ప్రాథమిక ఉపాధ్యాయసంఘ సమావేశం

అమలాపురం, ఏప్రిల్ 1

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ జనరల్ కౌన్సిల్ సమావేశం గత నెల 23 న కొత్తపేటలో శ్రీ టి. శామ్యూల్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సంఘ ఎకైన శ్రీయుతులు ఎమ్. నరసింహస్వామి, కీర్తి శ్రీరామమూర్తి హాజరైనారు. సమావేశంలో ఉపాధ్యాయులను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించారు.

అనంతరం శ్రీయుతులు వి. రవీంద్రుడు, అధ్యక్షులుగా కె. అబ్రహాం, యమ్. సూర్యనారాయణ ఉపాధ్యక్షులుగా కె. వీరభద్రరావు కార్యదర్శిగా మరి ఏడుగురితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# పాఠశాల పేరుతో ప్రజా ధనం స్వాహా

## గుంటూరు మున్సిపల్ ఛైర్మన్ అనుచరుని స్వార్థపరత్వం

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, ఏప్రిల్ 1

శ్రీనివాసరావుతోటలో శ్రీ మువగాలనన్నాని రావు స్థానికమున్సిపల్ ఛైర్మన్ చేబ్రోలహనుమయ్య ప్రావరంలో రవీంద్రనాథ్‌ఠాగూర్ కమిటీ అప్పర్ ప్రైమరీ స్కూలును 1964 సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పంపాయించుకున్నారు. ప్రస్తుతం ఈ స్కూలులో 200 మంది విద్యార్థులు, పదిమంది ఉపాధ్యాయులు వున్నారు.

ఈ ప్రబుద్ధుడు ఈ సంవత్సరం స్కూలను మిస్సుల కొరకు తన పాఠశాలలో వున్న విద్యార్థులందరి చేత అర్జీలు పెట్టించి, పదహారు వందల రూపాయలు ప్రభుత్వ వర్తనుండి తెచ్చి, ఒక్క విద్యార్థికి మూతం నలబై రూపాయలు ఇచ్చి మిగిలినది తాను స్వంతానికి గుటకాయస్వాహా చేశాడు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల దొంగసంతకాలు, దొంగవేలిముద్రలతో స్కూలర్ షిప్పులు అందినట్లు రికార్డులు పుట్టారు.

ఈ శ్రీనివాసరావు ఇంటదో తృప్తిపడక విద్యార్థుల్ని ఎక్కడ,ఎవరి బంధువులున్నారు వెనకబడిన జాతులవారి హాస్టలులని మరొక వ్యాపార సంస్థను ప్రారంభించాడు. ఇన్నెన్ని కుట్రలు నమ్మించుటకోసరకు కొన్ని వెదురు బుంగలు, కొన్ని భోజనసరుకు సరిపడినన్ని స్టేలులు కొని ఒక రోజు 22 మంది విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశాడు.

ఎందుకు చేస్తున్నారని కొందరు విద్యార్థులు అడగ్గా తమ మాతృదేవత జ్ఞాపకార్థము వి చెప్పినమ్మించాడు. మరుసటిరోజు ఆ స్థిలను విద్యార్థులచేతనే శుభ్రం చేయిస్తుండగా ఒక చెదురు వాసం పొరపాటున విరిగింది. అందుకు ఆగ్రహం చేబుతై ఈ కుహనాదేశభక్తుడు ఎనిమిది మంది విద్యార్థులను అతిక్రూరంగా కర్రలతో బాదినట్లు వారనారాడు.

దెబ్బలను భరించలేని విద్యార్థులువెంటనే డి. ఇ. వో గారి ఆఫీసుకు వెళ్ళి, వ్రాత పూర్వక రిపోర్టు రాసిఇచ్చారు.

అసలుకే మోసం వస్తుందని గ్రహించి ఈ శ్రీనివాసరావు ప్రస్తుతం ఏదో విధంగా విద్యార్థుల రిపోర్టును మాపీచేయించి ఈ ప్రమాదంలో నుండి బయటపడుట కని విద్యార్థుల తల్లితండ్రులవద్దకు వెళ్ళి స్కాలర్ షిప్పు డబ్బులు ఇస్తానని, తమకు అందినవని సంతకాలు చేయమని ఇంటింటికీ తిరిగి ప్రాధేయపడుతూ పడకాపాట్లు పడుతున్నాడు.

ఈ మువగాల శ్రీనివాసరావు తన పలుకుబడి సాన్నిహిత్యం పేరుతో సంబంధారికోలూ కూడా సంధానిచి ప్రజలను సంపేటి చేయుటంతో చీకటి బజారులో చిత్తమొచ్చినట్లు అమ్ముకుంటున్నాడు.

అసలు వీరిది పశ్చిమగోదావరిజిల్లా ఆచంట కూడా యిదే విధంగా నాటకాలను పాఠశాలలు ప్రారంభించి లాభపాటి దేనికి అమ్మివేసి గుంటూరులో సుకాంపెట్టాడు.

కనుక ప్రభుత్వం ఈయన మేనేజిమెంటును రద్దుచేయవలసి. అధివ్యక్తిలో వున్న పాఠశాల కనుక మున్సిపాలిటీ స్వాధీనంచేసి విద్యాలయాభివృద్ధికి తోడ్పడేటం న్యాయం. సమ తరుని శ్రీనివాసరావుతోటి ప్రజలు భావిస్తున్నారు.

# గ్రామోద్యోగుల సహాయ నిరాకరణ

## పలుప్రాంతాల్లో ప్రభుత్వయంత్రాంగం స్తంభన

విజయవాడ, ఏప్రిల్ 1

రాష్ట్రంలో పలుతాలూకాల్లో ప్రభుత్వ యంత్రాగాన్ని స్తంభింప చేస్తున్నారు. తమ కోర్కెలు ఆమోదింపబడేవరకు కూడదనే కృత నిశ్చయంతో వున్నారు.

రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం ఆదేశానుసారం గ్రామోద్యోగులు సమ్మెచేసి ప్రభుత్వ విధులు నిర్వహించ కూడదనే కృత నిశ్చయంతో వున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో రాష్ట్రసంఘం దేశ ప్రకారం గ్రామోద్యోగులు, గ్రామ నౌకర్లు యాభయ్యంతి అత్యధికమైన ఉత్సాహముతోనూ కార్యదీక్షతోనూ ఉద్యమంలో పాల్గొన్నారు. ట్యాంకు రెవెన్యూ వసూళ్ల కార్యాలు పనులు పూర్తిగా స్తంభించి పోయినవి. ప్రకాశీత కార్యక్రమములూ గ్రామోద్యోగులు నిర్వర్తించుట లేదు.

పశ్చిమ గోదావరిజిల్లా గ్రామోద్యోగుల మహాసభ మార్చి 25 వ తారీఖున తాడేపల్లి గూడెంలో జరిగింది. 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

తమ కోర్కెలు ఆమోదింపబడేవరకు ప్రభుత్వవిధులు వేటినీ నెరవేర్చకూడదని రాష్ట్రసంఘం ఆదేశం మేరకు తీర్మానం చేశారు.

### క్రొత్తపేట తాలూకాలో

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగులసంఘ ఆదేశంమేరకు తమ కోర్కెల సాధనకై పోరాటంచేయాలని తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా గ్రామోద్యోగులసంఘం తీర్మానించుకొన్నది.

ఈ సంవత్సరం ఈనెల 20 న కొత్తపేటలో జిల్లాగ్రామోద్యోగసంఘ అధ్యక్షులు శ్రీ ముమ్మిడి సూర్యారావు అధ్యక్షతన అత్యవసర మహాసభ జరిగింది. తమ కనీస కోర్కెలు ఆమోదింపబడే వరకూ ప్రభుత్వ విధులతో సహకరించవలదని మహాజనులతో పేర్కొంటూ ఆ మహాసభపై తాలూకాలోని గ్రామోద్యోగులు, గ్రామనౌకర్లు సంతకాలుచ

# తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని తొలగించేందుకు తోడ్పాటు

## లోకసభలో చవాన్ ప్రకటన; రాష్ట్ర సమైక్యత కాపాడబడాలని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 31

తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగిందనే భావాన్ని తొలగించే విషయంలో రాష్ట్రప్రభుత్వానికి తోడ్పడడానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో యేర్పడిన క్లిష్టపరిస్థితి నివారణకు కేంద్రం సిద్ధంగా ఉన్నదని నేటి లోక్ సభలో హోంమంత్రి శ్రీ చవాన్ తెలిపారు.

హోంశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూన్న సందర్భంగా ఆయన పైవిధంగా ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్ర, సౌభాగ్యంపట్ల ప్రభుత్వం ఆసక్తితోనున్నదని, రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాల మధ్య సత్సంబంధాలు ఉండాలనే ఆసక్తితో ప్రభుత్వం ఉన్నదని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం చాలా సెలుకువతో వ్యవహరిస్తుందని, ఇక్కడ యే చలువ పలికినా దాని ప్రభావం ఆ సమస్యపై ఉంటుందని హోంమంత్రి అన్నారు.

రాష్ట్రంలో సర్వీసుల సమగ్రతకు సంబంధించి సత్రమంగా ఆమలుజరగలేదని, యిందు వలననే ఒక అధికారుల బృందాన్ని కేంద్రం పంపించిందని అన్నారు.

తెలంగాణా సమస్యపై పాక్షికదృష్టితో అభిప్రాయాలను వ్యక్తపరచడం దురదృష్టకరమవుతుందని అన్నారు.

ఒకరినొకరు అర్థం చేసుకొనడానికి, తెలంగాణా ప్రజలకు అన్యాయం జరిగిందనే భావాన్ని తొలగించడానికి కొంత కాలాన్ని వెచ్చించాలని ప్రతిపక్ష పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

### గవర్నర్ల అధికారాలు

గవర్నర్లు అధికారాలను వినియోగించుకొనే విషయంలో కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించడానికి కలసి రావలసిందిగా ప్రతిపక్ష పార్టీలను ఆయన ఆహ్వానించారు.

శ్రీ చవాన్ తన గంట సమాధానంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలను, తెలంగాణా పరిస్థితిని, బేరీ కమిషన్ నివేదికను, మత కార్యకలాపాలను ప్రస్తావించారు.

ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశ్రమల రక్షణకు కేంద్ర రిజర్వు పోలీసును రాష్ట్రాలలో ఉంచే విషయంలో కొన్ని సాంప్రదాయాలనుకూడ నెలకొల్పాలని, యే రాష్ట్ర ప్రభుత్వంపైన కేంద్ర రిజర్వు పోలీసును దుర్వినియోగ పరచడం లేదని, అయితే అదే సమయంలో అవసరాలు దేశంలో వివిధ ప్రాంతాలలో సకాలం చేయడానికి అత్యంతరం - తెలుపకూడదని అన్నారు.

కేంద్ర ప్రాజెక్టులను రక్షించడానికి ఆ దళాలకున్న హక్కును రాష్ట్రాలు తీసుకోకూడదని శ్రీ చవాన్ తెలపగానే కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ ఇంద్రజిత్ గుప్త జోక్యం చేసుకుని కేంద్ర ప్రాజెక్టుల రక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అర్థించకుండానే ఏకపక్షంగా రిజర్వు దళాలు వెళ్ళవచ్చునా? అని ప్రశ్నించారు.

కేంద్ర రిజర్వు దళాలు తమంతట తాము వెళ్ళే సమస్య లేదని, ఆ ప్రాజెక్టు మేనేజ్‌మెంటు, సహాయాన్ని అర్థించిన పక్షంలోనే ఆ దళాలు రక్షణకు వెడతాయని శ్రీ చవాన్ చెప్పారు.

### కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

కేంద్ర - రాష్ట్ర సంబంధాలపై దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నదని, ఆ విషయంపై తానేమీ చెప్పదలచుకోలేనని, ఆ సమస్యను జాతీయ సమైక్యతా సమితి లోతుగా పరిశీలించిందని శ్రీచవాన్ చెప్పారు.

### పద్దులకు ఆమోదం

హోంమంత్రి శ్రీచవాన్ సమాధానం అనంతరం హోంశాఖ పద్దులను ఓటింగుకు పెట్టగా పద్దులకు అనుకూలంగా 172 ఓట్లు, వ్యతిరేకంగా 82 ఓట్లు రావడంతో పద్దులకు లోక్ సభ ఆమోదం లభించింది.

అంతకుముందు పద్దులపై జరిగిన చర్చలో శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ (జనసంఘం) ప్రసంగిస్తూ నేడు దేశం విచ్ఛిన్నమయ్యే దశలో ఉన్నదని, ప్రత్యేక తెలంగాణా డిమాండు అందుకు చిహ్నమని అన్నారు.

తెలంగాణా ప్రజలలో విశ్వాసాన్ని నష్టం కలగడం అత్యవసరమని ఆయన చెప్పారు.

గజేంద్ర గాడ్కర్ కమిషన్ నివేదికను పూర్తిగా అమలు జరపకపోయిన పక్షంలో జమ్మూలో తిరిగి మతకల్లోలాలు చెలరేగవచ్చునని అన్నారు.

ఇంకా అస్పృశ్యతను కొందరు బలపరుస్తూ ఉండటంవల్ల శ్రీ వాజ్‌పాయ్ తన విచారాన్ని వ్యక్తం చేస్తూ అస్పృశ్యత హిందూమతంలో దాగనని విశ్వసించేవారిలో తాను ఒకడినికానని అన్నారు.

శ్రీ చౌధురీనితిరాజ్ సింగ్ (కాం) మాట్లాడుతూ సరిహద్దు భద్రతా దళాలకు ఆధునిక ఆయుధ సామగ్రి ఉండాలని అన్నారు.

ఒక్క దీవులలో నౌకా స్థావరాన్ని నెలకొల్పాలని శ్రీ పి. యం. సయ్యద్ (కాం) సూచించారు.

కేంద్ర ప్రాజెక్టులకు రక్షణ అనే పేరుతో రాష్ట్రాలకు కేంద్ర రిజర్వు పోలీసులను పంపడం దేశంలో ఒక విధమైన అంతర్యుద్ధాన్ని ప్రవేశపెట్టడమేనని మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ పి. గోపాలన్ అన్నారు.

### తెలంగాణా సమస్య తీవ్రతను గుర్తించని కేంద్ర నాయకులు

తెలంగాణా ప్రాంతంలోని తీవ్రతను కేంద్ర నాయకులు గుర్తించినట్లు కనిపించడం లేదని శ్రీ నారాయణరెడ్డి (ఇండి) అన్నారు.

తెలంగాణాను కేంద్ర బృందాన్ని పంపడం ద్వారా ప్రభుత్వం విపరీతాలకారకాన్ని పక్షపాతవర్తనం ప్రారంభమవుతాయి.

## గిరిజనులపై పోలీసు కాల్పులు

హైదరాబాద్ మార్చి 31

శ్రీకాకుళంజిల్లా సోంపేట తాలూకా పాతకోట గ్రామంలో కొందరు వ్యక్తులు పోలీసులను అటకాయించడం వల్ల పోలీసులు నిన్న కాల్పులు జరిపారు.

వీరందరు ఉగ్రవాదులని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఈ సందర్భంగా పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. ఒక తుపాకిని, కొంత మందుగుండును, 12 దేశవాళీ బాంబులను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలియచేశారు.

బతాపురం గ్రామంలో ఈ నెల 24 వ తేదీన జరిగిన దాడిలో ఈ వ్యక్తులకు ప్రధాన పాత్ర వున్నదని పోలీసులు భావిస్తున్నారు. ఈ సందర్భంలో కొంతమందిని పోలీసులు పట్టుకోవడానికి రాగా, పై వ్యక్తులు వారిని అటకాయించారని ఈ సందర్భంగా పోలీసులు కాల్పులు జరిపారని అధికారులు తెలియజేస్తున్నారు.

## 'ఉపాధ్యాయుల రిక్రూటింగు మెంటు జరగబోదు'

విద్యాశాఖాధికారి హామీ

గుంటూరు, మార్చి 31

ఎట్టి పరిస్థితులలోనూ ఉపాధ్యాయులను రిక్రూటింగు మెంటు చేయబోమని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారి శ్రీ బి. ప్రతాపరెడ్డి ఈరోజు సిటీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయులకు హామీయిచ్చారు.

ప్రదేశ్‌లో 100 జూనియర్ కళాశాలలు ప్రారంభమవుతాయని, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా హోల్డర్లకు, 11, 12 తరగతులలో పనిచేస్తున్న డిపార్టుమెంటు ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు.

ఈ సభకు శ్రీ కె. రామచార్య అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యస్. వి. సుందరరావు మెమోరాండాన్ని సమర్పిస్తూ హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో ఉపాధ్యాయులను రిక్రూటు చేయరాదని, సెక్షన్‌కు 35 విద్యార్థులు దాటినయెడల అదనపు సెక్షన్‌లకు అనుమతించాలని, వేసవికాలంలో ఒంటిపూట తరగతులకు సంబంధించిన వేళలను నిర్ణయించే విషయాన్ని ప్రధానోపాధ్యాయులకు వదలాలని కోరారు.

పోస్టు గ్యాడ్యుయేట్ డిప్లొమా హోల్డర్ల తరపున శ్రీ యస్.సి.పుల్లయ్య మెమోరాండం సమర్పించారు.

## 69-70 లో రాష్ట్రాలకు రు. 615 కోట్లు

లోకసభలో శ్రీమురార్జీదేశాయ్

న్యూఢిల్లీ, మార్చి 31

1969 - 70 సంవత్సరంలో రాష్ట్రాలకు కేంద్రం యిచ్చే రు. 815 కోట్ల సహాయంలో రు. 430 కోట్లు అప్పు రూపంలోను, రు. 185 కోట్లు గ్రాంటు రూపంలోను వుంటుందని ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

## రాజ్యసభ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 31

రాజ్యసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది.

ఈ మాసం చివరి వారంలో రాజ్యసభ సమావేశం తిరిగి ప్రారంభమవుతుంది.

## బెంగాల్‌లో కేంద్ర రిజర్వు ఉపసంహరణ

కలకత్తా, మార్చి 31

పశ్చిమ బెంగాల్‌లోవున్న పది కేంద్ర రిజర్వు పోలీసు దళాలను ఉపసంహరించడం జరిగిందని రాష్ట్ర హోమ్‌శాఖ ప్రతినిధి నేడిక్కడ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

## కేంద్ర నాయకులతో శ్రీ జతిన్ చక్రవర్తి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 31

బెంగాల్ శాసనమండలిని రద్దుచేసేందుకు కావలసిన శాసనాన్ని రూపొందించేందుకు పార్లమెంటు సత్వర చర్యలు తీసికోవాలని, పశ్చిమ బెంగాల్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ జతిన్ చక్రవర్తి కేంద్ర మంత్రులతో జరిపించినప్పుడు చెప్పారు.

కేంద్ర హోంమంత్రి, న్యాయశాఖమంత్రి పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి, రాజ్యసభ అధ్యక్షులు శ్రీ వి. వి. గిరితో మాట్లాడిన పిదప పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ చక్రవర్తి తమ శాసనసభ మార్చి 21 న తీసిన ఏకగ్రీవంగా శాసనమండలిని రద్దుచేయాలని తీర్మానంచేసిన దృష్ట్యా దానిని పార్లమెంటులో శాసనంగా రూపొందించడానికి అందరూ అంగీకరించారని చెప్పారు.

అయితే యీ వేసవి సమావేశాలలో అది సాధ్యపడదని ఎందువేతనంటే సదాకార్యక్రమాలు యిదివరకే నిర్ణయింపబడినందున సాధ్యంకాదని వారు చెప్పారని ఆయన చెప్పారు.

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తరువాత ఏదేని చర్యలు తమవంతు తీసుకోవడతాయని శ్రీ చవాన్ చెప్పినట్లు ఆయన చెప్పారు.

## పాక్ అధ్యక్షులుగా యాహ్యాఖాన్

కరాచీ, మార్చి 31

జనరల్ యాహ్యాఖాన్ రావల్పిండిలో పదవీ స్వీకారం

పాకిస్తాన్ అధ్యక్షులుగా నేడు చేశారు.

పాకిస్తాన్‌లో నూతనరాజ్యాంగం యేర్పడే వరకు జనరల్ యాహ్యాఖాన్ అధ్యక్షపదవిలో ఉంటారని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

యాహ్యాఖాన్ వయస్సు 62 సంవత్సరాలు.

యాహ్యాఖాన్ తనంతట తానే పాక్ అధ్యక్షులుగా ప్రకటించుకున్నారు.

మార్చి 25వ తేదీన అయూబ్‌ఖాన్ అధ్యక్షపదవినుంచిపైకి దొలగి మార్షల్‌లాను ప్రకటించి పాలనను జనరల్ యాహ్యాఖాన్‌కు అప్పగించిన విషయం పాఠకులకు విదితమే.

జాతీయ, అంతర్జాతీయ విషయాలను సత్రమంగా చూడడానికే తాను పాక్ అధ్యక్షునిగా పదవీస్వీకారం చేయడం అవసరమైనదని యాహ్యాఖాన్ అన్నాడు.

విదేశాలలోని పాక్ దౌత్య అధికారుల అభిప్రాయాలను, పాక్ ప్రతినిధుల పూర్తి అధికారాలను తెలుపుతూ విదేశాల అధికారులకు పాక్ అధ్యక్షులుగా ఆయన సందేశాలను పంపించారు.

### రేడియో ప్రసంగం

ఎన్నికైన ప్రతినిధులు నూతన రాజ్యాంగం తయారు చేసేవరకూ తను అధ్యక్షునిగా వుంటానని ప్రజా స్వామ్యం పునరుద్ధరింపబడుతుందని యాహ్యాఖాన్ రేడియోలో ప్రసంగిస్తూ ఆయన ప్రకటించారు.

### అవినీతి నిర్మూలన

పబ్లిక్ సర్వీసులలో అవినీతిని నిర్మూలించడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్‌లోని తన ప్రతినిధులకు యాహ్యాఖాన్ ఆదేశాలిచ్చారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

మార్షల్ లా ప్రకటించిన తరువాత ఇంతవరకూ 52 మందిని అరెస్టు చేసినట్లు అధికార పూర్వకంగా తెలియజేయబడింది.

### పాఠశాలల ప్రారంభం

దేశవ్యాపితంగా పాఠశాలలు, కాలేజీలు ఈరోజు ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘర్షణలు జరుగలేదు.

### భుట్టో వ్యాఖ్య

జనరల్ యాహ్యాఖాన్ మంచి నమ్మకమైన వైనిండని వామపక్షపార్టీ అయిన అవామీ పార్టీ నాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్ భుట్టో తన స్వంత గ్రామం సంతోషలో ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు.

రాజ్యాంగం తయారుచేసిన తరువాత జరగవలసిన ఎన్నికలకు సంసిద్ధమవడానికి నీతిగల విద్యార్థులు, రైతులు, కార్మికుల ప్రతినిధులతో సహా విస్తృతమైన మహాసభ జరగాలని తాను భావిస్తున్నానని అన్నాడు.

అయూబ్‌ఖాన్ ప్రభుత్వం అవినీతికి అలవాలమైనదని అన్నాడు. ప్రజలను అణచివేసిందని ప్రస్తుత పరిస్థితికదే కారణమని అన్నాడు.

ఆయన యింకా యిలా అన్నారు

"పరిస్థితులు వక్రమవకపోతే ప్రజలుతమ మనస్సులను మార్చుకొంటారు. సత్రమంగా పనిచేస్తారు. గత ప్రభుత్వానికి చెందినకొద్ది మంది అధికారులు ప్రజలపై నిర్బంధకాండ జరిపిన కారణంగా హింసాయుత ఆందోళన జరిగింది.

ప్రజలు హింసకు హింసాయుత చర్యల ద్వారానే జవాబు చెప్పగలరు. రైతుల నీతి మెరుగుపరచవలసిందేతవరకూ ప్రాథమికంగా ఏమీ మార్పులు జరుగవు.

అమెరికా తమ జాతీయ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నదని విమర్శించాడు.

విద్యార్థి ఆందోళనను కమ్యూనిస్టు ఉద్యమంగా అమెరికా చిత్రీకరించుకున్నది. ఇది పొరపాటు. అమెరికా ఈ వైఖరిని మార్చుకోనైనా మార్చుకోవాలి లేక బలోచిస్తాన్‌లో జరిగిన సంఘటనలు యెదుర్కోవాలి. నేను కమ్యూనిస్టును గాను. కమ్యూనిస్టు అనుకూలుణ్ణికాను. నిజమైన ముస్లిమ్‌ను. ప్రజల పరిస్థితి మెరుగుపరచాలని కోరుతున్నాను." అని అన్నారు.

అరెస్టు చేస్తారని భయపడుతున్నారా? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ భయం అంటూ పుండడానికి నేను గూడా జైలులో వున్నానుకదా" అనిఅన్నారు.

## శాంతి భద్రతల రక్షణకు బెంగాల్ ప్రభుత్వ నిశ్చయం

జ్యోతిబాస్ హెచ్చరిక

కలకత్తా, ఎప్రిల్ 1

రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని ప్రభుత్వం నిశ్చయించిందని, అవసరమైతే శాంతి భద్రతలను కాపాడటానికి కేంద్ర దళాలను కూడా ఉపయోగించటానికి ప్రభుత్వం వెనకాడదని బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాస్ అన్నారు.

నిన్న కలకత్తా రేడియో కేంద్రంనుండి మాట్లాడుతూ హుగ్లీజిల్లా ముఖ్యంగా తెలెనిపర వంటివని మొదలగు ప్రాంతాలలో జరిగిన మత కల్లోలాలను ప్రస్తావించి శ్రీ జ్యోతిబాసు పై విషయాన్ని తెలియజేశారు.

శాంతి భద్రతలు కాపాడుటకు అన్ని సమాంతరాలు శాంతియుతంగా గౌరవప్రదంగా జీవించటానికి ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందనే విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. వివిధ మతాలు, వివిధ భావాలు మాట్లాడే ప్రజలమధ్య స్నేహ సౌహార్దాలను కలుగజేయాలన్నదే యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తూర్పు పాకిస్తాన్‌కు అవసరమయిన 300 చిన్న బస్సులను కొనుగోలు చేసేందుకు అవసరమయిన రుణాన్ని సేకరించేందుకు పాక్ ప్రభుత్వం ఇటలీతో సంప్రదింపులు జరుపుతున్నది.


EDUCATIONAL

ACCOUNT TEST (ANDHRA PRADESH) for Special & Departmental Tests: Summaries & Previous Years Questions / Answers Available.

Prospectus Free. Apply to ACCOUNT TEST INSTITUTE, Egmore, MADRAS-8


భీమవరం - మునిసిపాలిటీ

### టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీకి కాపటనవ్లింగు పొడవు సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచేగాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని ది. 10.4.1969వ తేదీ లక్ష్మివారం సాయంకాలము 4 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు సాయంకాలం 4.30 గంటలకు హాజరుగానున్న టెండరు దార్ల సమక్షమున సదరు టెండర్లు తెరవబడును. ప్రతి టెండరుతోపాటు డిపాజిట్టుగా రు. 150 లు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు దారులు చేయవలెను. తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో మున్సిపల్ ఇంజనీయరు కార్యాలయం నుండి పొందవచ్చును. టెండరు షెడ్యూలు ది. 7.4.1969 వ తేదీ సాయంకాలం 5 గంటల వరకు రు. 2 లు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి మున్సిపల్ ఇంజనీరు వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

పి. జి. శ్రీరాములు
మున్సిపల్ సెక్రటరీ
భీమవరం
22.3.1969

## ముల్కీ నిబంధనలు

# కొనసాగింపుకు రాజ్యాంగ సవరణ

## అవసరమని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్రమంత్రివర్గం నిర్ణయం

హైదరాబాదు మార్చి 31

తెలంగాణా ప్రాంతంలోని ముల్కీలను రక్షణను కొనసాగించేందుకు రాజ్యాంగాన్ని సవరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి నేడు రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించింది.

సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా మంత్రి వర్గం పై నిర్ణయం తీసుకున్నది.

సుప్రీంకోర్టు తీర్పుప్రకారం ముల్కీ నిబంధనలు రద్దయ్యాయి. రాష్ట్రంలోని ఏ వ్యక్తి అయినాసరే తెలంగాణా ప్రాంతంతో సహా, రాష్ట్రంలో ఎక్కడయినా ఉద్యోగం పొందడానికి అర్హుడవుతాడు.

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అత్యవసరంగా ముఖ్యమంత్రి నివాస భవనంలో జరిగింది.

## శ్రీ సి. ఎస్. రాజుకు అభినందనలు

విజయవాడ మార్చి 31

"భలేమాష్టారు" చిత్ర నిర్మాత శ్రీ సి. ఎస్. రాజుకు ఇక్కడి మిత్ర బృందం నేటి సాయంత్రం అభినందన సభ ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పి జి. బెనర్జీ అధ్యక్షత వహించారు.

శ్రీ రాజు మొదటిషాట్ "భలేమాష్టారు" "భలే" అనిపించుకున్నదని సభలో మాట్లాడిన వక్తలు మెచ్చుకున్నారు.

"భలేమాష్టారు" దర్శకులు శ్రీ ఎస్. డి. లాల్ నైపుణ్యాన్ని కూడా వారు మెచ్చుకున్నారు.

సభలో శ్రీయుతులు జి. కామరాజు, కాట్రగడ్డ రాజగోపాలరావు, శాస్త్రి నారాయణరావు, తుర్లపాటి కుటుంబరావు యింకా తదితరులు మాట్లాడారు.

మిత్రులు యిచ్చిన ప్రోత్సాహమే తన విజయానికి కారణమని, నటీ నటులు, దర్శకులు, డిస్ట్రిబ్యూటర్లు తనకు సంపూర్ణ సహకార మిచ్చారని శ్రీ రాజు ప్రసంగించారు.

శ్రీ రాజు గుణగణాలను దర్శకుడు శ్రీ లాల్ వివరించారు. ఆ తరువాత సభ ముగిసింది.

## రాగితీగ దొంగకు కఠినశిక్ష విధింపు

విజయవాడ, మార్చి 31

సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ క్వార్టర్స్‌వద్ద ఫిబ్రవరి 15 న రాగితీగ దొంగిలించిన నేరానికి నిడమానూరుకు చెందిన షేక్ బాషాను విజయవాడ వన్టౌన్ రైల్వే మేజిస్ట్రేట్ షరీఫ్ హుస్సేన్ అహ్మద్ మూడు నెలల కఠిన జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. శ్రీ యుతులు సత్యనారాయణ (సి. సి. ఎస్.), అప్పలరాజు (రేవటౌన్) కేసును దర్యాప్తు చేశారు.

## శ్రీ కొల్లా వెంకయ్య రాజీనామా

రాష్ట్ర ఉగ్రవాద పార్టీకి

విజయవాడ మార్చి 31

రాష్ట్ర ఉగ్రవాద నాయకులలో ప్రముఖులైన శ్రీ కొల్లా వెంకయ్య రాష్ట్రఉగ్రవాదపార్టీకి రాజీనామాచేస్తూ, అఖిలభారత ఉగ్రవాద పార్టీకి తన తోడ్పాటు తెలుపుతూ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

శ్రీకాకుళం పోరాటం శక్తిని అంచనా వేయడంలో రాష్ట్ర ఉగ్రవాద పార్టీ దివాళాకోరుతనాన్ని ప్రదర్శించిందని, రైతాంగం విముక్తికి ఆ ఉద్యమాన్ని ఉదాహరణగా హర్షించాలని చేసిన ప్రతిపాదనను తిరస్కరించారని, అఖిలభారత ఉగ్రవాద పార్టీ చేసిన విమర్శతో తాను ఏకీభవిస్తున్నానని శ్రీ వెంకయ్య తెలిపారు.

ఆత్మ విమర్శన లేకుండా శ్రీ నాగిరెడ్డి రివిజనిస్టు ఉద్దేశాలను రాష్ట్ర ఉగ్రవాదపార్టీ కమిటీ అనుమతిస్తున్నదని అయన విమర్శించారు.

రాష్ట్ర కమిటీపై అఖిలభారత కమిటీ చేసిన విమర్శకు సంబంధించిన అంశాలన్నీ నిరాధారమని రాష్ట్ర కమిటీ త్రోసివేసిన నియమం పాఠకులకు విదితమే.

## శ్రీ దినేష్‌సింగ్‌తో మంగోలియా ఉప విదేశీ మంత్రి భేటీ

న్యూఢిల్లీ, మార్చి 31

విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్ సింగ్‌తో మంగోలియా ఉపవిదేశాంగ మంత్రి లంబాన్ దాగ్‌వా సైదాన్ నేడిక్కడ అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిపారు.

రేపు యిక్కడ భారత - మంగోలియా ద్విపక్ష చర్చలు ప్రారంభమవుతాయి.

## ఎగుమతి సంస్థలకు విదేశీ మారక ద్రవ్య సదుపాయం

1969-70 దిగుమతి విధాన ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 31

ఎగుమతులను బాగా పెంచడానికి అత్యవసరమయిన ముడి పదార్థాలను, విడిభాగాలను దిగుమతి చేసుకొనడానికి ఎగుమతి సంస్థలకు అనుమతించాలని, అందుకు అవసరమైన విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చాలని 1969-70 దిగుమతుల విధానంక్రింద నేడిక్కడ ప్రకటించారు.

ముడిపదార్థాలను, విడిభాగాలను ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌ద్వారా దిగుమతి చేసుకోవడానికి పథకాన్ని రూపొందించారు.

రేపటినుంచి ప్రారంభమయ్యే తదుపరి ప్రణాళికలో మొదటి రెండేడుకి దిగుమతి విధానాన్ని రూపొందించారు.

59. ప్రాముఖ్యతను పొందే పరిశ్రమలు అవసరాలను బట్టి ఉత్పత్తి అవసరాలు ప్రాతిపదికపై తీసుకొస్తాయి.

## 'శివసేన సంస్థను నిషేధించాలి'

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 31

ఫాసిస్టు శివసేన కార్యకలాపాలపైన, దానికి మద్దతు ఇస్తున్న వారిపైన విచారణ జరపడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని, శివసేనను నిషేధించాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ భూపేష్ గుప్తా రాజ్యసభలో నేడు డిమాండ్ చేశారు

శివసేన కార్యకలాపాలపై నాలుగుగంటల పాటు చర్చను ప్రారంభిస్తూ, బొంబాయిలో శివసేన కార్యకలాపాలు, జాతిసమగ్రతకు, ప్రజాస్వామ్యానికి, పౌరజీవితానికి హానికరంగా తయారయ్యాయని. కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలోని గుత్త పెట్టుబడిదారులు, అభివృద్ధి నిరోధక శక్తులు శివసేన అభివృద్ధికి తోడ్పడ్డాయని శ్రీ భూపేష్ గుప్తా విమర్శించారు. హోమ్‌మంత్రి శ్రీ చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శివసేన సంస్థను అంతం దండలు సమర్థిస్తారని ఆరోపించారు.

హోమ్ మంత్రిపై శ్రీ గుప్తాచేసిన ఆరోపణలకు కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు మోహన్ ధారియా, ఎ. జి. కులకర్ణి తీవ్ర అభ్యంతరం చెబుతూ, శ్రీ చవాన్‌పై చేసిన ఆరోపణలు అప్పుడు సమాచారంతో కూడుకున్నవని పేర్కొన్నారు.

కార్మికవర్గానికి వ్యతిరేకంగా వినియోగించే నిమిత్తం స్వతంత్రపార్టీ, గుత్తపెట్టుబడిదారులు శివసేనను ప్రోత్సహించారని శ్రీ భూపేష్‌గుప్తా ఆరోపించారు.

ఎన్నికలలో బొంబాయిలో తలయెత్తిన అల్లకల్లోలాలను శ్రీ గుప్తా ఉదహరిస్తూ, పోలీసులు, ప్రభుత్వం శివసేన కుట్రలో ఒక భాగమన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి రేడియోలో ప్రసంగించినప్పుడు శివసేన ఆగడాలను విమర్శించకుండా ఆవన్నీ గొందవర్గ లేనన్నందుకు త్రోసివుచ్చారని ప్రశ్నించారు.

హోం మంత్రి బొంబాయి వెళ్ళినప్పుడు శివసేన ఏ విధమైన ప్రదర్శన జరపలేదని కాని ఉప ప్రధాని బొంబాయి వెళ్ళినప్పుడు శివసేన ప్రదర్శనలు జరిపిందని దీనిబట్టి పోలీసులు శివసేనతో లాలూచీ పడ్డారని వెల్లడవుతుందన్నారు.

శివసేన ఆగడాలకు పరిష్కారం పార్టీ మేనని, శివసేనను మొదట్లోనే నిర్మూలించడానికి ఒక జాతీయ దృక్పథం అవసరమన్నారు.

శివసేన సంస్థను నిషేధించాలని శ్రీ భూపేష్‌గుప్తా డిమాండు చేశారు. శివసేన చర్యలను సమూలంగా అణచివేయవలసిన బాధ్యత కాంగ్రెసు ప్రభుత్వానిదే నన్నారు.

శివసేనకు ప్రభుత్వమిచ్చే అన్ని సహాయాలను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రధాని మొదలైన జాతీయ నాయకులపై అసభ్యకరమైన పదజాలాలు ఉపయోగిస్తున్న 'మార్మిక్' దినపత్రికకు న్యూస్ ప్రింట్ సరఫరాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

శివసేన శివాజీ పేరును ఉపయోగించుకొనడం దురదృష్టకరమన్నారు.

బొంబాయి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఎస్.ఎస్. పి. కమ్యూనిస్టులు శివసేనతో పొత్తు కలిశాయని కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. కె. పి. సిన్హా విమర్శించారు.

శ్రీ దయాభాయిపటేల్, (స్వతంత్ర) మాట్లాడుతూ శివసేనతో తమ పార్టీకి ఏ విధమైన సంబంధం లేదన్నారు. శివసేన ఏర్పడటానికి మహారాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు.

### మంత్రి సమాధానం

శివసేన సంస్థను నిషేధించే అధికారం ప్రభుత్వానికి లేదని హోమ్ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ విద్యా చరణ్ శుక్లా శ్రీ భూపేష్‌గుప్తాకు సమాధానమిచ్చారు.

శివసేన లాంటి సంస్థల అవాంఛనీయ కార్యకలాపాలను నిరోధించాలంటే, ముందుగా రాజకీయ, ఆర్థిక, సాంఘిక స్థాయిలలో వాటిని పరిశీలించవలసి వుంటుందన్నారు.

శివసేనపై జరిగిన చర్చలో పాల్గొన్న వారందరూ శివసేన చర్యలను ఏకగ్రీవంగా ఖండించారు.

## జైపూర్ సమీపంలో బస్సు ప్రమాదం

7 గురి దుర్మరణం

37 మందికి తీవ్రగాయాలు

జైపూర్, మార్చి 31

జైపూర్ నాలుగు మైళ్ళ దూరంలో నేటి సాయంత్రం రెండు ప్రయాణీకుల బస్సులు ఢీకొనడంతో ఒక స్త్రీతోసహా 7 గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు.

37 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

గాయపడిన వారందరు స్వామి మాన్ సింగ్ ఆసుపత్రిలో చేర్చబడ్డారు. వీరిలో ఏడుగురి పరిస్థితి చాలా తీవ్రంగా వున్నట్టు తెలుస్తోంది.

## ఐసెన్‌హోవర్ అంత్యక్రియలు

### వాషింగ్టన్‌లో 40 దేశాల ప్రతినిధుల హాజరు

వాషింగ్టన్, మార్చి 31

అమెరికా మాజీఅధ్యక్షులు ఐసెన్‌హోవర్ అంత్యక్రియలలో పాల్గొనే నిమిత్తం దాదాపుగా 40 దేశాలకు చెందిన రాజులు, అధ్యక్షులు, ప్రధానులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు నేడిక్కడ హాజరయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా వీరందరికీ వాషింగ్టన్‌లో పెద్దయెత్తున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబడ్డాయి.

భారత ఉపప్రధాని

# బర్మాలో ఘోర అగ్నిప్రమాదం

## 3 వేల కొయ్య భవనాలు బుగ్గి:

## 5 నిండుప్రాణాలు బలి: లక్షలాదిఆస్తినష్టం

రంగూన్, మార్చి 31

బర్మాలోని బరావతి నదీ తీరానగల ఒక పట్టణంలో నిన్న ఘోర అగ్నిప్రమాదం జరిగింది. అతిసుందరంగా వున్న యీ పట్టణం శ్మశాన వాటికగా తయారయ్యింది.

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు, దుకాణాలతోసహా 3 వేల కొయ్య భవనాలు కాలిపోయాయి.

మంటలలో చిక్కుకొని మరణించిన కుటుంబాల భౌతిక కాయాలను బయటికి లాగారు. మృతుల సంఖ్య యింకా పెరగ వచ్చునని తెలుస్తున్నది. 15 వేలమంది నిరాశ్రయులయ్యారు. 50 లక్షల రూపాయల నష్టం సంభవించి వుండవచ్చునని అధికార ప్రకటనలో తెలియచేయబడింది. నగరం మూడింట రెండు వంతులు ధ్వంసం అయింది.

నిన్న మధ్యాహ్నం కిరోసిన్ స్టౌ మండిన వలితంగా యీ అగ్నిప్రమాదం జరిగింది. గాలి గంటకు 25 మైళ్ళ వేగంతో వీచడంతో అగ్నిజ్వాలలు నలు మూలల వ్యాపించాయి. అగ్నిమాపక దళాలు వచ్చినా మంటలను అదుపులోకి తేలేకపోయాయి.

నిర్వాశ్రయులైన వారు సహాయక శిబిరాలలో తలదాచుకున్నారు. మరికొందరు మండలాలు నగరానికి చేరుకొన్నారు.

## పశ్చిమాసియాలో తీవ్ర భూకంపన

టోకియో, మార్చి 31

మధ్య ఆసియాలో ఈ రోజు భూమి కంపించింది.

కైరోకు దక్షిణంగా 70 మైళ్ళలో వున్న బెనిసూయిఫ్ వద్ద ఒకరు చనిపోయారు. అనేక భవనాలు ధ్వంసం అయినాయి.

కైరో జిల్లాలో ఇంకు కూలి గాయపడిన 8 మంది కార్మికులను హాస్పిటల్లో చేర్చారు.

అలెగ్జాండ్రియా, సూయజ్, ఇస్మాయిలియా పోర్టుసయ్యిద్ అశ్వన్ ప్రాంతంలో భూమి కంపించింది.

జెరూసలెం, టెల్ అవీవ్ యితర ప్రాంతాలలో గూడా భూమి కంపించింది. నష్టాల వివరాలు యింకా అందలేదు.

## దక్షిణ వియత్నాంలో ఎన్నికలు

### అమెరికా రక్షణ మంత్రి ఇంటర్వ్యూ

వాషింగ్టన్, మార్చి 31

స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఎన్నికలుజరిగిన పిదప తద్వారా దక్షిణవియత్నాంలో ప్రభుత్వం ఏర్పడితే అందులో జాతీయ విమోచన సంఘం వుండడాన్ని తను అంగీకరిస్తానని అమెరికా రక్షణమంత్రి మెల్విన్ లియార్డు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

స్వయంనిర్ణయాధికార హక్కును గురించి మేము ఎల్లప్పుడూ మాట్లాడుతూ వున్నాము.

వారు సబబైన మార్గానపోయి ప్రభుత్వంలోనికి జాతీయ విమోచన సంఘటనను తీసుకొంటే, వారు స్వేచ్ఛగా జరిగే ఎన్నికలలో ఎన్నికైతే అభ్యంతరం వుండదని, నేను అభిప్రాయపడుతున్నాను.

"యు. యస్. న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు" అన్న పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో యీ విషయం చెప్పారు.

దక్షిణ వియత్నాం ప్రజలు తమను తాము రక్షించుకొని వారికి మనం నిర్ణయించిన కొన్ని లక్ష్యాలు వారు కొరుకోవటంలేదన్న విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికి వీలుగా స్వయం నిర్ణయాధికారం కొరకు ప్రయత్నించుతున్నదన్న విషయం తేల్చడానికి అమెరికా పరీక్ష చేయవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు.

## వైమానికదళ 36 వ వార్షికోత్సవం

### రాష్ట్రపతి, ప్రధాని, రక్షణమంత్రి ప్రభృతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఏప్రియల్ 1

భారత వైమానిక దళ 36 వ వార్షికోత్సవ సందర్భంగా, వైమానిక దళాధికారులకు, వైమానిక దళ సిబ్బందికి, భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రక్షణమంత్రి నేడు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

కాలిపాంగ్, హిమాలయాలకు దగ్గరగా నున్న ప్రాంతాలలో, ప్రకృతి సిద్ధమైన విపత్తులకు గురియైన ప్రజలకు ఆహారాన్ని, యితర వస్తువులను సరఫరా చేయుటలో పౌర అధికారులకు వైమానిక దళం ప్రశంసనీయమైన సహాయం చేసిందని, అలాంటి వైమానికదళానికి అధిపతిగా వుండే అవకాశం కలిగినందులకు నేనెంతో సంతోషిస్తున్నానని ప్రెసిడెంట్ డాక్టర్ హుస్సేన్ తన సందేశంలో పేర్కొన్నారు.

వైమానికదళ సిబ్బంది నైతికస్థాయిని, సంక్షేమాన్ని అభివృద్ధి చేసేవారు వారి భవిష్యత్తును, వారి కుటుంబాల సంక్షేమాన్ని కూడా అభివృద్ధి చేయుటలేదన్న దృఢవిశ్వాసాన్ని రాష్ట్రపతి వ్యక్తపరిచారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తన సందేశంలో ప్రకృతివిధ్వంసవిపత్తులలో ప్రజలకు వైమానికదళం అత్యంత ప్రశంసనీయమైన సహాయంచేసి వారి అభిమానాలను పొందినదని అన్నారు.

రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్ తన సందేశంలో యిలా అన్నారు. వుత్సాహవంతులైన నాయకుల ఆధిపత్యంలో వైమానిక దళం అత్యంత ధైర్యసాహసాలతో గర్వించదగిన సత్సంప్రదాయాలను నెలకొల్పిందని, భారత వైమానిక దళానికి అపూర్వమైన భవిష్యత్తు వుందని అన్నారు.

రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా తనసందేశంలో అయుధోత్పత్తి రంగాలకు భారత వైమానికదళం అందజేసిన సహకారాన్ని పొగిడారు.

రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణన్ తన సందేశంలో, వైమానిక దళం యొక్క త్యాగాలు దేశ గౌరవాన్ని పొందాయన్నారు. ముగ్గురు వైమానిక దళాధికారులను వైమానిక దళ వైస్ మార్షల్స్‌గను, మరి ముగ్గురిని ఎయిర్ కమాండర్లుగను ప్రమోట్ చేశారు. నలుగురు అధికారులు, గ్రూపు కెప్టన్లుగను, 50 మంది అధికారులు వింగ్ కమాండర్లుగను ప్రమోటయ్యారు.

## ఎన్. జి. వో. లపై రహస్య నివేదికలు

### తమిళనాడు ముఖ్యమంత్రి వివరణ

మద్రాసు, మార్చి 31

నాన్ గజిటెడ్ ప్రభుత్వోద్యోగులపై రహస్య నివేదికలను మార్చు చేసే విషయంపై ప్రభుత్వం ఆసక్తి కల్గివుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడు శాసనసభలో చెప్పారు.

ప్రభుత్వం యీ మేరకు కొన్ని సలహాలను స్వీకరించిందని ఆయన అన్నారు.

ఈ విధానాన్ని ఎత్తివేయాలని స్వతంత్ర పార్టీ సభ్యుడొకరు కోరగా ముఖ్యమంత్రి తిరస్కరించారు.

అయితే ప్రభుత్వాధికారులు ఎన్. జి. వోలపై తప్పుడు రిపోర్టులు పంపితే, ఎన్. జి. వోలు పై అధికారులకు తెలుపవచ్చునని ఆయన చెప్పారు.

## ఒరిస్సా శాసనసభలో ప్రతిపక్షం వాకౌట్

భువనేశ్వర్, మార్చి 31

కొన్ని ఆరోపణలపై దర్యాప్తు జరిపించవలసిందిగా ప్రజాసోషలిస్టుపార్టీ కోరగా ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్ దేవ్ తిరస్కరించారు. దానికి నిరసనగా ఒరిస్సా శాసనసభ నుండి ప్రతిపక్ష పి. యస్. పి. గ్రూపు వాకౌట్ చేసింది.

రెవిన్యూమంత్రి బి. సురేంద్రనాథ్ పట్నాయక్ కుటుంబీకుని తన నియోజక వర్గంలోని తన స్వగ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేసుకున్నారని ఆరోపింప బడింది. కరువు నివారణ నిధులనుండి ఆ మొత్తాన్ని తన గ్రామాభివృద్ధికి వాడుకున్నట్లు ఆరోపణ చేయబడింది.

పై ఆరోపణపై దర్యాప్తు జరిపించ వలసిందిగా పి. యస్. పి. సభ్యులు కోరగా, కార్యక్రమ నిబంధనావళిని పరిశీలించి చర్చిద్దామని ముఖ్యమంత్రి అన్నారు. హామీ యిచ్చారు.

అయితే శ్రీ సింగ్‌దేవ్ నేడొక సుదీర్ఘ ప్రకటనచేస్తూ ఆరోపణలపై దర్యాప్తు అనవసరమని తిరస్కరించారు.

ముఖ్యమంత్రి చర్చకు సమాధానమిస్తూ, రెవిన్యూ మంత్రిగారి ఒక్కరి నియోజక వర్గానికేగాక, మరో రెండు ప్రక్కనియోజక వర్గాలకు కూడా ఆ నిధులను వినియోగించినట్లు చెప్పారు. కరువు ప్రాంతానికి సమీపంగా వున్నందున ప్రజలు అక్కడనుండి యీప్రాంతాలకు వలసవస్తున్నందునసహాయ కార్యక్రమాలు ఆయా ప్రాంతాలలో యివ్వబడ్డాయని ముఖ్యమంత్రి సమర్థించారు.

## జెక్‌లోని సోవియట్ సైనికులపై ప్రదర్శకుల దాడి

ప్రాగ్, మార్చి 31

మంచుమీద ఆడే హాకీ పోటీలో సోవియట్ యూనియన్‌పై జెకోస్లోవేకియా జట్టు గెలవడంతో జెక్‌లో వున్న సోవియట్ సైనిక కేంద్ర కార్యాలయాలపై దాడులు జరిగాయని నేటిరాత్రి యక్కడ అధికార పూర్వకంగా ప్రకటింపబడింది.

దేశీయాంగ మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన యిస్తూ సంపూర్ణతల ఫలితంగా 51మంది పోలీసులు గాయపడారనీ ప్రాగ్‌లోని సోవియట్ ఎయిర్‌లైన్ కార్యాలయంపై ప్రదర్శకులు దాడిచేశారని తెలిసింది.

ఇలాంటి చర్యలు జరిగితే పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

ఉత్తర బోహిమియా తదితర ప్రాంతాలలో గూడా ఇలాంటి దాడులు జరిగాయి.

## విల్సన్ ఆహ్వానానికి బయాఫ్రా తిరస్కృతి

లాగోస్, మార్చి 31

బయాఫ్రా అవతల నైజీరియా సంక్షోభంపై సంప్రదింపులకు రావలసిందిగా బ్రిటిష్ ప్రధాని విల్సన్ చేసిన ఆహ్వానాన్ని బయాఫ్రా నాయకుడు ఓజుకువు నేడు తిరస్కరించాడు.

### విల్సన్ అడీస్‌అబాబా రాక

ప్రధాని విల్సన్ ఇథియోపియా రాజు హెయిలీసెలాసీతో చర్చలు జరిపేందుకు నేడు అడీస్‌అబాబా చేరాడు.

## రిజర్వు బ్యాంక్ ఉద్యోగుల సమ్మె నోటీసు

### మధ్యవర్తిత్వ తీర్పు పొడిగింపుకు నిరసనగా

తిరువనంతపురం, మార్చి 31

అఖిల భారత రిజర్వు బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్. మేనేజిమెంటుకు సమ్మె నోటీసును యిచ్చింది.

ఈ విషయాన్ని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యం. సి. జాకబ్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

రెండు, మూడు తరగతుల బ్యాంక్ ఉద్యోగుల వేతనాల వ్యవస్థ, కొన్ని యితర పరిస్థితులకు సంబంధించిన మధ్యవర్తిత్వ తీర్పును పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సమ్మె చేయాలని నిర్ణయించాలని అసోసియేషన్ నిర్ణయించిందని శ్రీ జాకబ్ తెలియచేశారు.

వేతనాల పెంపుదలకు బదులుగా మధ్యవర్తిత్వ తీర్పువలన అనేక సందర్భాలలో వేతనాలలో కోత పెట్టడం జరిగిందని ఆయన తెలియచేశారు. రెండు పార్టీల ఆమోదం లేకుండా మధ్యవర్తిత్వ తీర్పును పొడిగించటం అన్యాయమని అన్నారు.

## బ్రిటన్, అంగిల్వాల మధ్య ఒప్పందం

ఆంగ్విల్లా, మార్చి 31

అంగ్విల్లా రాజ్యాంగ సంక్షోభాన్ని పరిష్కరించడానికి బ్రిటన్, అంగ్విల్లా మధ్య 7 అంశాలుగలకార్యక్రమంపై నేడుఒప్పందం కుదిరింది.

ఈ నెల మొదట్లో బ్రిటన్ సైనికులు అంగ్విల్లాపై దాడిచేసిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఈ ఒప్పందంక్రింద బ్రిటిన్ హైకమిషనర్ టోసీలీ అంగ్విల్లాలోనే వుంటాడు. ఆయన అక్కడనుండి వెళ్ళిపోవాలని అంగ్విల్లా డ్వీపంలో ప్రదర్శనలు జరిగాయి. బ్రిటిష్ దళాలు త్వరలో ఉపసంహరించుకొంటాయి.

## ట్రాంబె ఎరువుల కర్మాగారానికి రు53లక్షల ఆదాయం

బొంబాయి, ఏప్రిల్ 1

ట్రాంబేలోని భారతీయ ఎరువుల కర్మాగారం వుత్పత్తిని ప్రారంభించిన తరువాత మొదటిసారిగా 1968-69 లో రు 53. లక్షల ఆదాయాన్ని సంపాదించింది.

పబ్లిక్‌రంగంలో రు. 48 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈకర్మాగారం మొదటిసారిగా తన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు కొత్తగా పథకాలు ఏర్పరచుకున్నది.

కువాయిట్‌కు చెందిన మధ్య తూర్పుదేశాలకు, అరబ్ రిపబ్లిక్‌కు ఈ కర్మాగారం అమ్మోనియం డై కార్బొనేట్, పొటాసన్ ఎగుమతి చేసింది ఈకర్మాగారంఎగుమతుల ద్వారా రు. 100 లక్షల విదేశీ మారకాన్ని సంపాదించింది.

ఈ కర్మాగారం సంపాదించిన విదేశీ మారక ద్రవ్యం గణనీయమైనది కాకపోయినప్పటికి తగినంతమంది విదేశీ కొనుగోలుదారులకు ఈకర్మాగారం వుత్పత్తులు ఆకర్షించాయని ఈకర్మాగార జనరల్ మేనేజరు శ్రీ యస్. కె. ముఖర్జీ అన్నారు.

పోటీ అధికంగా వున్నప్పటికి 1968-69 లో భారతదేశం మొదటిసారిగా ఎరువులను ఎగుమతి చేయగలిగింది అని శ్రీముఖర్జీ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో కూడా ఈ కర్మాగారం వుత్పత్తులు సంతృప్తికరంగా వుండగలదన్నారు.

## పెదవడ్లపూడిలో నూరు శాతం పన్నులు వసూలు

పెదవడ్లపూడి, ఏప్రిల్

గుంటూరుజిల్లా పెదవడ్లపూడి గ్రామపంచాయితీలో 1968 69 సంవత్సరపు అన్ని రకములపన్నులు లోగావున్న బకాయిలతో సహా నూటికి నూరుపాళ్ళు వసూలుచేశామని పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ మహమ్మద్ అలి తెలియజేస్తున్నారు.

## హిందూ మహాసభ ముగింపు

పాట్నా, మార్చి 31

గోవధను నిషేధించాలని, హిందూమతం పుచ్చుకున్న వారిని గుర్తించాలని, విదేశీ మిషనరీలపై శాసనం ద్వారా ఆంక్షలు విధించాలని కోరుతూ నేటి ఉదయం యిక్కడ ముగిసిన అంతర్జాతీయ హిందూ మహాసభ తీర్మానం చేసింది.


నిప్పుతో చెలగాటం

బందిపోటు దొంగల స్థావరం:

మహారాజు తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిఘటిస్తూ బందిపోటు దొంగల నాయకుడు సర్దార్ తరమా? పాడు! చూడాలి! సూర్యోదయం చూసే సరికి మొలిగినట్టు ఈ రాజేం చేస్తాడు? వాడి తల్లో బోజెమ్మ దిగొచ్చినా సరే ఈ సీమలో బతుకుమీదాశతోకలేదు! ... అన్నాడు ఆవేశంగా. అంతలో సాహా" అంటూ మంగూ వచ్చి డక్కడికి.

మంగూ సరైన సమయానికి అక్కడికి రావడంతో సర్దార్ అతనికి జరిగిన దంతా వివరించాడు. మంగూ తను కూడా ఆవిషయాన్ని విన్నానని రాజు చేసిన ప్రతిజ్ఞకు సమాధానం చెప్పడానికి చక్కని అవకాశం లభించిందని, మంగళపురి నుండి అమరావతికి పెళ్ళమన్న రాజనిధిని మధ్యదారిలో అడ్డగించ నిర్ణయించానని చెప్పాడు. అందుకు సర్దార్ తన సమ్మతాన్ని తెలియజేసి విజయుడుపై తిరిగిరమ్మని దీవించాడు.

దొరికిన బయలు దేరుతూ మంగూ తన ప్రియురాలు దుర్గ వద్ద సెలవు తీసుకున్నాడు. దుర్గ విధితోక అతనిని సాగనంపింది.

* * *

రాజదర్బారు:

రాజనిధిని బందిపోటు దొంగల పాలు చేసి ప్రజలతో పాటిపోయిన పైదికులను చూసి ఉగ్రుడయ్యాడు రాజు. "ఇంతసేనా నిన్నుండి వుండి ఒక బందిపోటు దొంగను పట్టుకోలేక పోతుల్వారంటే సిగ్గు చేటు. దీనికి అంతు ఎప్పటికి?" అని ప్రశ్నించాడు.

అతని ప్రశ్నకు సమాధానం యువరాజు వద్దనుంచి వచ్చింది. బందిపోట్లను నిర్మూలించేందుకు అనుమతిని కోరాడు యువరాజు ప్రతాప్. రాజ్యానికి ఏకైక వారసుడైన యువరాజును వదిలివెళుకోవడానికి ఇదే చక్కని తరుణమని భావించిన మంత్రి, యువరాజు నిర్ణయాన్ని బలపరిచాడు. కాని వీరబేనుడు మాత్రం అందుకు అంగీకరించలేదు.

తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని ఉత్సాహపడుతున్న యువరాజు మహారాజును ఒప్పించాడు. అతని నిర్ణయాన్ని సుజాత కూడా మార్చుతోక పోయింది. (సశేషం)

సురేష్ మూవీస్ సమర్పించు

బొమ్మలు చెప్పిన కథ

దర్శకుడు జి.విశ్వనాథం

మాటలు రమానాయుడు

సంగీతం NVKR

ఏప్రిల్ 4 విడుదల



రేపే ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ-రేష్మమహల్

గుంటూరు-నాజ్ అప్సర

రాజమండ్రి-అప్సర

కాకినాడ-కల్పన

కోటిరూపాయలకు పైగా ఖర్చుచేసి నిర్మించిన N.N. నిప్పో సమర్పించు

జెమినివారి

సత్యభామ

టెక్నిమ్‌కలర్

డైరెక్షన్- S.S. వాసన్

మ్యూజిక్- శంకర్-జైకిషన్

3,4,5,6 తేదీల్లో ఉదయం ఆటలు జరుగును

శ్రీ వేంకటరమణాంజనేయ



ANDHRA UNIVERSITY

**REVISED NOTIFICATION**

It is hereby notified that the examinations noted below will commence on the dates mentioned against each. All private candidates for M. A., and M. Com. Previous and Final Degree Examinations are required to take the examinations only at the University College of Arts, Law and Commerce, Waltair.

Candidates studying at P. G. Centre, Guntur and those who had failed in M. A (Previous) & M. Com. (Previous) M. Sc. (Previous) Examinations held at the P. G. Centre in 1968 will take the ensuing examination at the A. U. P. G. Centre, Guntur only.

All candidates who have applied for admission to the examinations should proceed to their respective centres three days before the commencement of the Examinations and obtain their Hall Tickets in person from the Chief Superintendent of the centre concerned producing proper Identification certificates

| | |
|---|---|
| Diploma in Hindi | 28—4—1969 |
| P. G Diploma in Sanskrit | 30—4—1969 |
| P. G. Diploma in applied Statics | 19—5—1969 |
| M A., M Com. Previous<br>M. Sc Previous and Final<br>M. Sc (Tech.) B Sc. (Special)<br>B Pharm<br>B. E., and B. Tech. | 26—5—1969 |
| M A. and M. Com. Final | 31—5—1969 |

—Controller of Examinations


## యుద్ధంకోసం ఇజ్రాయిల్ ప్రజలపై అదనపు భారం

టెల్‌అవీవ్, మార్చి 31

అమెరికా నుండి కొనుగోలు చేసే ఫాంటమ్ యుద్ధ విమానాలకయ్యే వ్యయంలో కొంత భాగం పూడ్చడానికి వీలుగా ప్రభుత్వానికి 10కోట్లడాలర్లు అప్పు యివ్వవలసిందిగా ఇజ్రాయిల్ ప్రజలను అడగనున్నట్లు జనరల్ హయికు లాస్కార్ నేడిక్కడ చెప్పారు.

ఈరోజు ప్రారంభం అయిన దేశవ్యాపిత ఉద్యమం జాతీయ రక్షణ బుణాల పథకానికి ఈయన అధ్యక్షులు.

మొత్తం ఖర్చు 30 కోట్లడాలర్లు అవుతుందనీ ఇందులో మూడోభాగం ప్రజలు యివ్వాలని ఆయన అన్నారు.

రక్షణమంత్రి దయాన్‌తోసహా యితర మంత్రులు యీ ప్రచారంలో పాల్గొంటారు.

## రాజధానిలో మహావీర జయంతి వేడుకలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

మహావీర జయంతి ఉత్సవాలు విన్నవాణాలో జరిగాయి. జైన మతానికి చెందిన ముఖ్యమైన నాయకుల ఆధ్వర్యంలో పెద్ద వూరేగింపు జరిగింది. ఈ వూరేగింపులో 50 వేల మంది పాల్గొన్నారు.

అఖిలభారత మహావీర జయంతి కమిటీవారు ఏర్పాటు చేసిన మహావీర జన్మదినోత్సవాలను దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ మహావీరుని ఉపదేశాలు ప్రజలకు చిరస్మరణీయమైనవని అన్నారు.

విద్యా మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి రావు మాట్లాడారు. భారతీయ తత్వశాస్త్రము చాలా గొప్పదైనప్పటికి, శ్రీ మహావీరుని ఉపదేశాలు ప్రత్యేకమైన గుర్తింపు వున్నదన్నారు.

## సోలీసు లాఠీఛార్జీలో 22 మందికి గాయాలు

### సురేంద్రనగర్ వద్ద

సురేంద్రనగర్, (గుజరాత్) మార్చి 31

రాళ్ళు విసురుతున్నారనే ఆరోపణపై ప్రజలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జీ, బాష్పవాయు ప్రయోగంవలన 22 మంది గాయపడ్డారు.

ఇక్కడకు మూడుమైళ్ళ దూరంలో వడ్‌పన్ పట్టణ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం సందర్భంగా ఈ సంఘటన నేడు జరిగింది. బడ్జెట్ సమావేశానికి బయటి వారిని ఎవ్వరిని రానివ్వరాదని మున్సిపాలిటీ నిర్ణయించింది. సమావేశం హాలులో ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా మున్సిపాలిటీ భవనం వద్ద చేరిన వెయ్యిమంది ప్రజలు డిమాండ్ చేశారు. అనుమతి నిరాకరించటంతో ప్రజలు అక్కడనున్న పోలీసులపై రాళ్ళు విసిరివేశారని పోలీసు అధికారులు ఆరోపించారు.

ప్రజలను చెదరగొట్టేందుకు జరిపిన ప్రయత్నాలు విఫలమవటంతో బాష్పవాయు ప్రయోగాన్ని లాఠీఛార్జీని జరపవలసి వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ - టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: శ్వేతరాత్ర ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.